



మహా కుంభాభిషేక సంప్రోక్షణ సందర్భంగా ప్రత్యేక పూజలు

16వ పేజీలో..


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 24, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు






# స్వర్ణయుగమైన యాదగిరీశుని.. గోపురం

2 లో..

- స్వర్ణ కాంతులతో కనుల విందు చేస్తున్న స్వామివారి విమాన గోపురం
- అత్యంత వైభవంగా దివ్యవిమాన స్వర్ణగోపుర మహాకుంభాభిషేక మహోత్సవం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు చేతుల మీదుగా స్వర్ణ గోపుర ఆవిష్కరణ

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావులు హాజరయ్యారు. ముందుగాయాదగిరిగుట్టకు రోడ్డు మార్గంలో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11:15 నిమిషాలకు కొండపైకి చేరుకున్నారు. నేరుగా కొండపైన యాగశాలలకు చేరుకుని మహాపూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం ఉత్తర రాజగోపురం నుంచి ఆలయ ప్రకారం లోకి చేరుకొని మెట్ల మార్గం లో దివ్యవిమాన స్వర్ణగోపురంపైకి చేరుకున్నారు.



# పెరిగిన.. విద్యుత్ వాడకం

## గృహజ్యోతికి దూరం కానున్న లబ్ధిదారులు

- ఆదా చేస్తేనే గృహజ్యోతికి అర్హులు
- ఎండ వేడిమికి కొనుగోలు చేస్తున్న ఏసీలు, కూలర్లు
- మరింత పెరగనున్న విద్యుత్ వాడకం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతుండడంతో విద్యుత్ వినియోగం పెరిగింది. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ వినియోగం పెరిగి కొందరు లబ్ధిదారులు గృహజ్యోతికి దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది. 200 యూనిట్ల వరకు విద్యుత్తు వాడితేనే గృహజ్యోతికి అర్హులు. అంతకుమించి విద్యుత్తు వాడితే గృహజ్యోతికి అర్హత కోల్పోతారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ వినియోగదారులు విద్యుత్తు వాడకాన్ని తగ్గించుకుంటే తప్ప గృహ జ్యోతి పరిధిలో ఉంటారు. లేనిపక్షంలో

2 లో..



2 లో..

# సంత్ సేవాలాల్ అందరి ఆరాధ్య దైవం

## మాజీ సిఎల్పీ నేత జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:**

సంత్ సేవాలాల్ అందరి ఆరాధ్య దైవమని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని శ్రీ చైతన్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి కార్యక్రమాన్ని బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంతు సేవలలు జయంతి ఉత్సవాలు అధికారికంగా తెలంగాణలో తప్ప దేశంలో ఇంకెక్కడ జరపడం లేదని ఇది తెలంగాణ ప్రభుత్వం గొప్పతనం అన్నారు. ప్రతి గిరిజనులు సంప్పు సేవలాల్ మారాజు చూపిన మార్గంలో నడవాలని జాతీయ యొక్క జీవన ప్రమాణాలు పెరగాలి బాగుండాలని సేవాలాల్

## స్వర్ణమయమైన యాదగిరిశుని గోపురం..

(మొదటి పేజీ తరువాయి..)

ఉదయం 11.33 నుంచి 11:56 గంటల వరకు బంగారు గోపురానికి స్వామివారి సుదర్శన చక్రానికి మహా కుంభాభిషేకం నిర్వహించి సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా యాదాద్రి లక్ష్మీనర సింహ స్వామి వారి స్వర్ణగోపురాన్ని ఆవిష్కరించారు. దివ్యవిమాన స్వర్ణగోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు. ఈ మహా కుంభ అభిషేకం సంప్రోక్షణ మహోత్సవాలు శ్రీ శ్రీ శ్రీ వానమామలై మఠం 31వ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించారు. యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకులు నలందిగల్ లక్ష్మీనరసింహచార్యులు, ఉప ప్రధాన అర్చకులు, అర్చక బృందం వేద పారాయణికులు ఈ మహా కుంభ సంప్రోక్షణ మహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం 12:00 గంటలకు త్రితల గోపురం నుంచి ప్రధానాలయంలోకి చేరుకున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామిని దర్శించుకుని బంగారు ధ్వజస్తంభాన్ని దర్శించుకుని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి స్వామివారి లడ్డూప్రసాదం అందజేశారు. ఆలయ ఈవో భాస్కరరావు స్వామివారి బంగారు గోపుర శిఖర జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి కొండపైన వసతి గృహానికి చేరుకున్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో సమీక్ష సమావేశం నిర్వహించారు .అనంతరం రోడ్డు మార్గంగుండా హైదరాబాద్ వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట సీఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందు ల సామేలు , నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం , దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, ముఖ్య సలహాదారులు వేం నరేందర్‌రెడ్డీ, శ్రీనివాస రాజు శాంతకు మారి , చీఫ్ సెక్రటరీ, వేముల శ్రీనివాస్ , ఓ.ఎస్.డి. టు సి.ఎమ్..ఐ.ఎ.ఎస్.. ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ శైలాజ రామయ్య ర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు ఎమ్. హనుమ ంతరావు , కార్పోరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి , గోల్డ్ ప్లేటింగ్ కమిటీ సభ్యు లు గోవిందా హరి, వై టి డి ఏ ముఖ్య కార్య నిర్వణాధికారి జి.కిషన్ రావు , ఆలయ కమిటీ మెంబర్,మోహన్‌రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి , శ్రీ యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఎ. భాస్కర రావు , ఉప కార్య నిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధి కారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ వాడకం

(మొదటి పేజీ తరువాయి..)

బిల్లులు చెల్లించక తప్పదు. రోజురోజుకు ఎండలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఎండ తీవ్రత ఉండటంతో రానున్న నెలల్లో మరింత ఎండ వేడిమి పెరగనుంది. ఈ క్రమంలో ప్రజలు కూలర్లు ఏసీలు తదితర పరికరాలను కొనుగోలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రతి ఒక్కరూ పొదుపు పాటించాల్సిన అవసరం ఉంది. ఎవరైతే 200 యూనిట్ల వరకు విద్యుత్తును వాడుకొని జీరో బిల్లులు పొందుతున్నారు వారు మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలి. లేని పక్షంలో గృహ జ్యోతి పరిధి నుండి బయటకు రావాల్సిన పరిస్థితి వస్తుంది. విద్యుత్ ఆదా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో13,85,385 గృహ జ్యోతి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.8, 78,360 మంది 200 యూనిట్ల రాయితీని పొందుతున్నారు. వినియోగం పెరగడంతో వారు జీరో బిల్లు నుంచి బిల్లు చెల్లించే పరిస్థితికి రావాల్సి వస్తుంది. నల్లగొండ జిల్లాలో 5,58,637 గృహ జ్యోతి కనెక్షన్లు ఉండగా 200 యూనిట్ల లోపు 4,26,859 మంది జీరో బిల్లు పొందుతున్నారు. సూర్యాపేట జిల్లాలో 4,51,501 గృహ జ్యోతి కనెక్షన్లు ఉండగా 2,10,528 మంది 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 3,75,247 గృహ జ్యోతి కనెక్షన్లు ఉండగా 2,40,973 మంది 200 యూనిట్లు పొందుతున్నారు. ప్రస్తుతం ఇందులో కొంతమంది విద్యుత్ వినియోగం పెరిగిన కారణంగా జీరో నుంచి బిల్లు చెల్లించే పరిస్థితి రానున్నారు. ఏసీలు కూలర్లను తక్కువ సమయం ఉపయోగించుకోవాలి. గృహాల్లో ఎల్ఈడి బల్బులను వినియోగించుకుంటే ప్రయోజనం కలుగుతుంది. ఫ్యాన్లు అవసరం ఉన్నప్పుడే వేసుకోవాలి. గృహాల్లో టీవీలను కూడా అవసరం ఉన్నప్పుడే వాడుకోవాలి. ఈ సంవత్సరం ఎండలు తీవ్రంగానే ఉండే పరిస్థితి కనిపిస్తుంది. దీంతో విద్యుత్తు వినియోగం పెరగక తప్పదు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ వినియోగంపై ప్రభావం పడింది. ఏది ఏమైనప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువమంది విద్యుత్ వినియోగదారులు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకుంటున్నారు.

రోజురోజుకు గృహ సంబంధమైన, వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ కనెక్షన్లు పెరుగుతున్నాయి. కొత్తగా గృహాలను నిర్మించుకోవటం వెంటనే విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేసుకోవడం సర్వసాధారణం. వ్యవసాయ రంగానికి కూడా పెద్ద మొత్తంలో విద్యుత్ కనెక్షన్లను పొందుతున్నారు.

ఆయకట్టు లేని గ్రామాల్లో వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి సాగు చేస్తున్నారు. దీంతో విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోక తప్పడం లేదు. వ్యవసాయానికి సంబంధించి కనెక్షన్లే ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతము చిన్నచిన్న కుటుంబాలు ఏర్పడటం కొత్తగా గృహాలు నిర్మించుకోవటం, ఆ తర్వాత విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. విద్యుత్ వాడకాన్ని బట్టి గృహ జ్యోతి పథకము వర్తిస్తుంది.

# అక్రమ ఇసుక రవాణాపై కేసులు నమోదు చేయాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆకస్మిక తనిఖీ“

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన చెక్పోస్టుల్లో ఇసుక అక్రమ రవాణా పై నిరంతరం నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు, జిల్లా పర్యటన భాగంగా లింగాల క్రాస్ రోడ్ వద్ద చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్ట్ రిజిస్టర్లు పరిశీలించారు, చెక్కు పోస్టుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై పోలీసు అధికారులు సిబ్బందికి వివరించారు, పూర్తిస్థాయిలో రాత్రింబవళ్లు రాకపోకల్లో వాహనాల నిలిపివేసి తనిఖీలు చేయాలన్నారు, నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమణా ప్రమాణాలు నిర్వహించాలని అక్కడికక్కడే ఆదేశించారు నదీ పరివాహక వాగులు ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి గట్టి చర్యలు చేపట్టాలన్నారు,




అక్రమంగా రవాణా చేసిన వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించి కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను జప్తు చేయాలన్నారు,

అధికారుల సమన్వయంతో జీరా బిల్లులు డబల్ ట్రిప్పులు అదనపులోడు నకిలీ బిల్లులు తప్పుడు వాహనంలో రవాణా తప్పుడు గమ్యం స్థానం అలాంటి వాటిని పుల్లంగించిన ఎడల ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని హెచ్చరించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్పోస్టులలో అప్రమత్తంగా ఉండాలని కోరారు,

## సంత్ సేవాలాల్ అందరి ఆరాధ్య దైవం

(మొదటి పేజీ తరువాయి..)

అనునిత్యం కోరుకున్నాడన్నారు. అంతకుముందు హోలియా ప్రధాన విధులు భార్యగా ర్యాలీ నిర్వహించారు. లంబాడి మహిళల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం ఎంపీ కుందూర్ రవి రెడ్డి ఎమ్మెల్యే పొందూరు జెవిరెడ్డి లో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి భోగ్ బండారు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ , మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు భాస్కర్ నాయక్, గిరిజన నాయకులు ఆంగోతు భగవాన్ నాయక్, రామచంద్రనాయక్, బాబురావు నాయక్, స్కైలాబ్ నాయక్, ప్రసాద్ నాయక్, రవికుమార్ నాయక్, సక్రు నాయక్, బిక్షనాయక్, పాండు నాయక్, ప్రసాద్ నాయక్, కుర్ర శంకర్, మోతిలాల్, ముని నాయక్, సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల వివాదం సత్వరమే పరిష్కరించాలి

**సాగర్ ఆయకట్టు నీటి సరఫరాలో వార బంధీ సడలించాలి**

**చెరువులు కుంటలు, నింపాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

కృష్ణా జలాల వివాదం సత్వరమే పరిష్కరించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశం లో బొంతు రాంబాబు మాట్లాడుతూ కృష్ణా బెసిన్ లో శ్రీశైలం, నాగార్జునసాగర్ నీటి కేటాయింపులు పై ఏర్పడిన వివాదం ఉభయ తెలుగు రాష్ట్రాలు సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవాలని అన్నారు. అలాకాకుండా కేంద్ర జోక్యం సమస్య మరింత జటిలం అవుతుంది అని అన్నారు. ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు నీటి సరఫరా లో వార బంధీ సడలించి రెండు వారాలు నీరు సరఫరా, ఒక్క వారం నిలుపుదల పద్ధతి అనుసరించాలని బిబిసి, కల్లూరు మేజర్లు క్రింద చివరి ఆయకట్టు పంటలకు సాగునీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు, చెరువులు కుంటలు బావులు లో నీరు తగ్గి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని ఖమ్మం జిల్లాలో ఉన్న చెరువులు కుంటలు సాగర్ జలాల తో నింపాలని కోరారు , సాగు నీరు ఇబ్బందులు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు కూడా నీరు వృధా కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా లో ధాన్యం బోనస్ పెండింగ్ లో ఉన్న 65 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రైతు భరోసా ప్రభుత్వం మూడు ఎకరాల వరుకు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశాం అని ప్రకటన చేసింది కానీ వందలాది మంది రైతులు జమ కాలేదు అని వ్యవసాయ అధికారులు, బ్యాంకు లో చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ,బిక్కసాని గంగాధర్, శీలం సత్యనారాయణ రెడ్డి , మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు,కుసుపూడి మధు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డీఎస్పీ సిహెచ్ ఆర్ వి ఫణిందర్ అవగాహన**

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి సిహెచ్ ఆర్ వి పండిందర్ సూచించారు, సైబర్ నేరాలపై మహిళలపై జరిగే నేరాలపై విద్యార్థిని విద్యార్థులపై జరిగే మోసాలపై మానవ అక్రమ మీద నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు, ప్రధానంగా క్రిష్ట బిట్కాయిన్ మోసాలు పిరమిడ్ ఎం ఎల్ ఎం మోసాలు జంపుడు డిపాజిట్ మోసాలు అప్రమత్తత వంటి విషయాల్లో సూచనలు చేశారు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే క్రిప్టో పెట్టుబడి ఆహ్వానాలను విశ్వసించవద్దని ఎలాంటి న్యాయమైన పెట్టుబడి ఖచ్చితంగా హామీ ఇవ్వకూడదు అన్నారు, నకిలీ ఎక్స్చేంజ్ లో వాలెట్లు మోసపూరిత ప్లాట్ఫా రముళ్ళు డిపాజిట్ తీసుకున్న తర్వాత మాయమవుతుంటారని పేర్కొన్నారు. టు ఫ్యాక్టర్ అంతటికేషన్ హార్డ్వేర్ వాలెట్లను ఉపయోగించడంలో పాటు అప్రమత్తంగా ఉండాలన్నారు, డిజిటల్ అరెస్ట్ పెట్టుబడి మోసాలు కొరియర్ ఉద్యోగ మోసాలు 19 30 ఎన్సీ ఈఆర్టీ పోర్టల్ గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడితే 1930 నంబర్ ఒక కాల్ చేయాలని డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ సైబర్ క్రైమ్ గౌట్ ఇన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్ షీ టీం కానిస్టేబుల్ ఈ కిరణ్ కుమార్ సి సిఎస్ కానిస్టేబుల్ డి నరసింహారావు మామిళ్లగూడెం ప్రభుత్వనంత పాఠశాల ప్రిన్సిపాల్ వాయిస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. ఒకరు మృతి, పలువురికి గాయాలు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



ప్రైవేట్ బస్సు ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొట్టగా..ట్రాక్టర్‌పై ఉన్న దంపతుల్లో భార్య మృతి చెందగా..భర్త కోమాలోకివెళ్లగా పలువురికి గాయాలైన ఘటన మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకి -నార్కట్‌పల్లి రహదారిపై చింతపల్లి బైపాస్ వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరుకు చెందిన పలువురు హైదరాబాద్ నుండినెల్లూరుకు బయలుదేరారు. ఈ క్రమంలో మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్ తండాకు చెందిన దంపతులు నూనావత్ సైదా, సునిత(38)సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం జటావత్‌తండాకు బొడ్రాయి పండుగ నిమిత్తం





ట్రాక్టర్‌పై బయలుదేరారు. కాగా ప్రైవేట్ బస్సు ట్రాక్టర్‌నువెనుక నుండి బలంగా ఢీకొట్టింది. దీంతో సునిత మృతి చెందగా, భర్త సైదా కోమాలోకి వెళ్లినట్లు తెలిపారు. బస్సులో ప్రయాణంచేస్తున్న నెల్లూరుకు చెందిన రాజశేఖర్, నాగ చరిత, శైలజ, రాధ, అఖిల, శివరామకృష్ణ, సురేందర్ రావులతో పాటు బస్సు డ్రైవర్ ఎస్‌కె ఉమర్, క్లీనర్‌లకుగాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో పలువురిని చేర్పించగా, మిగిలిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## భార్య వేదింపులు తట్టుకోలేక భర్త మృతి

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాత వార్త.*



మండలంలోని, ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన, నక్క వెంకన్న, తండ్రి చంద్రయ్య వయసు (35)లు,మృతుని భార్య సరిత కాపురానికి రావడం లేదని, పలుమార్లు పెద్దమనుషుల మధ్య పంచాయతీ జరిగినద ని, అయిన కాపురానికి రాక పోగా, ఆమె తన తరుపు బంధువులు పలు మార్లు మృతున్ని బెదిరించడం తో, మనస్తపం చెంది , బాత్రూం లో ఉరి వేసుకుని చనిపోయినట్లు, మృతుడి తండ్రి నక్క చంద్రయ్య పిర్యాదు మేరకు మృతుని భార్య సరిత, ఉరి బండ మల్లయ్య, మన్యం శ్రీను లు, తన కొడుకును పలు మార్లు వేదించడం వలననే బలవంతంగా మృతి చెందినట్లు పేర్కొన్నారు, మృతుని తండ్రి పిర్యాదు మేరకు పై వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపు తున్నట్లు, ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు. మృత్తునికి కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

## ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

*బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*

అప్పుల బాధతో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్కేసర్ మండల కేంద్రంలోని సాయినాథ్ కాలనీ కి చెందిన గుర్రం గణేష్(34) గత కొద్ది రోజులుగా అప్పుల బాధతో, జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి మండల కేంద్రంలోని శ్రీ లోగిలిల్లు వెంచర్ లో చెట్టుకు చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు గుర్రం శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి:ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 23:*



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్సీ కోటిరెడ్డిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ వ్యాపార వేత్త చిట్టిపోలు యాదగిరి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం గౌరవాధ్యక్షులు కాకునూరు నారాయణ గౌడ్, సీతారామచంద్రస్వామి దేవ స్థానం అధ్యక్షులు మేడిపల్లి మోహన్ రావు, దేవస్థాన కమిటీ సభ్యులు వడ్డే సతీష్ రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్ గౌడ్,మధుబాబు, రాంబాబు, ప్రియాంక రాము, ఆంజనేయ మాలదారులు, భక్తులు,పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:*



హాలియా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ప్రాంగణంలో స్వయంభూ శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ జీర్ణోద్ధారణ సహితవిగ్రహ ప్రతిష్ట మహోత్స వంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మోహన్ రావు గురుస్వామి, చిట్టిప్రోలు యాదగిరి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, గజ్జల శివారెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, పోలోజు రమేష్ చారి, ఇస్రం లింగస్వామి, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, ఆంజనేయ స్వామి మాలధారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంబోత్సవం

### కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్



**పెద్ద అడిశర్లపల్లి, 23 పిబ్రవరి, ప్రభాతవార్త:** మండలం లోని ఎల్లాపురం గ్రామం ల నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్స వ కార్యక్రమన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ చేతుల మీదగా ఆదివారం నాడు ప్రారంభించారు,ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి అనంతరం శాలువాలతో సత్కరించినారు, దేవాలయం లో వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం లో వేదపండితుల ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు,ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ దేవపావత్ నరేందర్, బీసీసెల్ మండల అధ్యక్షులు బొడ్డపల్లి మహేందర్ ,ఎర్ర యాదగిరి, రాంబాబు , కలకొండ కొండల్, ఆంజనేయులు,విజేందర్, వెంకటయ్య తదితరులు ఉన్నారు

## కనుల పండుగగా శాంతి కళ్యాణం



**కోదాడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ రంగాపురం లో గల శ్రీ అభయాంజనేయ స్వామి 22వ వార్షికోత్స వం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్త జన సమూహం లో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చొని శాంతి కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హోమం, పూర్ణాహుతి నిర్వ హించారు. కాగా వార్షికోత్స వానికి భక్తులు భారీగా హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి అన్నదాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు కుర్రి గోపయ్య, ఉపాధ్యక్షులు మల్లు సైదిరెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాసరావు, చిత్తలూరి శివయ్య, మల్లు నాగిరెడ్డి,అత్తులూరి ప్రసాద్, రావెల్ల కృష్ణారావు, వనపర్తి రామయ్య, మల్లు జగన్నాథరెడ్డి, మైలారి శెట్టి భాస్కర్, స్థానికులు భక్తులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపతానికి కృషి చేస్తా

*నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*



నడిగూడెం మండల కేంద్రంలో నడిగూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నడిగూడెం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పల్లపు గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, గద్దం మల్లేష్ యాదవ్, బాణాల నాగరాజ్, చిల్లంచర్ల సత్య నారాయణ, ఆదిమల్ల సురేష్ కుమార్, పల్లపు శ్రీనివాస్, వల్లెపు శ్రీనివాస్, కాసాని శివకృష్ణ, శ్రీరాముల శ్రీనివాస్, మామిడి రామకృష్ణ, గుంజతిరుమలేష్,యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక అబ్బాస్ దర్గా

### ...కంకణాల వెంకట్‌రెడ్డి

**చింతపల్లి,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గా అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం చింతపల్లి మండలం పికె మల్లేపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం లావణ్య చంద్రశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నిరంజన్, మహేందర్, అమర్నాధ్, పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



# యాదవుల ఇలవేల్పు లింగ మంతుల స్వామిమాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



స్వామి ఆలయం కు చేరుకున్న అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. లింగమంతుల స్వామి,యలమంచమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద గోల సైదులు, పెద్ద గొల్ల బుర్ర వెంకన్న,బుర్ర బాబు,బుర్ర చిన్న వెంకన్న,నేరెళ్ల సైదులు,కాకాని వెంకటేశ్వర్లు తదితరులు పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

*అనంతగిరి ఫిబ్రవరి 23 ప్రభాత వార్త:*

యాదవుల ఇలవేల్పు,ఆరాధ్యదైవం లింగమంతుల స్వామి అని కోదాడ మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైన లింగమంతుల స్వామి,యలమంచమ్మ తల్లి జాతరకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు యదవలు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నిర్వహించే జాతరలు మన సంస్కృతి సాంప్ర దాయాలకు వారధి అన్నారు.జాతరల తో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం అలవడంతో పాటు ప్రజల మధ్య ఐక్యమత్యం వెల్లివిరుస్తుందన్నారు. లింగమంతుల స్వామి యాదవుల ఆరాధ్య దైవం అని లింగ నామస్మరణతో తమ వారంతా బాగుండాలంటూ మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. అనంతరం యాదవ కులస్తుల మహిళలు గంపలు నెత్తినెత్తుకొని బోనాలు సమర్పించేందుకు బారులు తీరారు.జామల గుట్ట పై వెలిసిన లింగమంతుల




# ఆర్యవైశ్యులు సామాజిక సేవలో ముందుండాలి

*కోదాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యులు సామాజిక సేవా కార్యక్రమాల్లో అగ్ర భాగాన నిలుస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా కార్యవర్గ పదవుల నియామకం కొరకు ఆర్యవైశ్య సంఘం కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ, మండల స్థాయిలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కొరకు చురుకుగా పని చేసే వారికి జిల్లా కార్యవర్గంలో చోటు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గాన్ని పూర్తి చేసుకొని త్వరలోనే సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన కమిటీ చేత ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘ అభివృద్ధి జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణం కోసం



శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గంలో ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, సంయుక్త కార్యదర్శి అశోక్, యూత్ అధ్యక్షుడు బొమ్మిడి అశోక్, మాజీ అధ్యక్షుడు అనంత రాములు, మాజీ కార్యదర్శి బండారు రాజా, కుక్కడపు బాబు, సత్యనారాయణ, జగని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అభిషేకాలు



**నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** నడిగూడెం మండలం, రత్నవరంలో మాఘ మాసం కృష్ణ పక్షం మూలా నక్షత్రం ఆదివారం దశమి సందర్భంగా సరస్వతి అమ్మవారి నక్షత్రం అయి నందున దేవా లయం తరపున బొడ్రాయి కి అభిషేకము ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభిషేకాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, మహిళా భక్తులు, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ పసుపులేటి రమా వినయ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

*నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:*

పలు పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థుల తరఫున నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యా సంస్థలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిసి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. ప్రచార గడువు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధ్యాయులను నేరుగా కలిసి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి

*మునగాల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం ,తి।దిది జాతీయ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె .రాజేష్ డిమాండ్ చేశారు .ఆదివారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం లో ఏర్పాటుచేసిన వికలాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆదేశాలను అమలు చేయడం తన బాధ్యత అంటూ చెబుతూ అదే రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో తి।దిది ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వృద్ధుల వితంతువుల పెన్షన్ 4 వేలకు వికలాంగుల పెన్షన్ 6000 పెంచి ఆర్టీసీలో వికలాంగులకు 100 రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు చల్లా బ్రహ్మం మైనార్టీ సెల్ నాయకులు షేక్ హుస్సేన్ సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 20 రోజులుగా నీటి అవస్థలు పట్టించుకోని అధికారులు

*మునగాల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రేపాల లో 20 రోజులుగా నీటి అవసర ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు పట్టించు కోవడం లేదని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాక్టర్ల బైకు, సైకిల్ ల ద్వారా దూర ప్రాంతం నుంచి ప్రజలు నీటిని మోసుకుంటున్నారని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న , ఫలితం లేకుంటనే పోతుందని తెలిపారు. వేసవికాలం ప్రారంభం లోనే నీటి సమస్యలు ఇలా ఉంటే వేసవిలో ప్రజలు ఇంకా ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని లేనియెడల గ్రామ ప్రజలతో కలిసి ఖాళీ బిందెలతో సంబంధిత మండల ఆఫీసు , కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

**నడిగూడెం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** 202425 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికి ఆదివారము స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 515 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 504 మంది హాజరైనట్లు 11 మంది విద్యార్థులు గైరహాజరైనట్లు చీఫ్ సూపరిండెంట్, ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరిగింది. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రం లోకి అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా సౌకర్యాలు కల్పించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.ఈ కార్యక్రమంలోడిపార్ట్మెంటల్ ఆఫీసర్ సరళ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులకు మంత్రి తుమ్మల ఆశీర్వాదం.

**కోదాడ ఫిబ్రవరి 23 , ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ బత్తినేని హను మంతరావు, జ్యోతి దంపతుల ప్రథమ కుమారుడు అఖిల్, నిరుప దంపతులను ఆశీర్వదించారు. కాగా వారి వివాహం ఈనెల 20వ తారీకు రాత్రి 8 గంటలకు కోదాడ పట్టణంలో జరిగింది. కౌన్సిలర్ హనుమంత రావు ఆహ్వానం మేరకు ఆదివారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి నివాసానికి విచ్చేసి నూతన దంపతులు అఖిల్ నిరుపలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, బొల్లు రాంబాబు, మల్లికార్జున్, హరిప్రసాద్, దండా వెంకటయ్య, శ్రీనివాసరెడ్డి, భూపతి రెడ్డి, అశోక్,రవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గంగమ్మ తల్లి జాతర

*అనంతగిరి ఫిబ్రవరి 23 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది.దీనిలో భాగంగా గోపతి వంశస్తుల ఆధ్వర్యంలో అర్చకురాలు బత్తిని వీరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు.గంగమ్మ తల్లినీ దర్శించుకునేందుకు గ్రామస్తులంతా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.మహిళలు బోనాలతో అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు మొండిగా ఉండాలని,పిల్లాపాపలతో ప్రజలంతా సుభక్షంగా ఉండాలని అమ్మవారికి ముడుపులు కట్టి మేకపోతులను బలిచ్చారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

**రాజలింగమూర్తి హత్య కేసులో 10 మంది..!**

**ఏడుగురి అరెస్ట్.. పరారీలో ముగ్గురు.!?.**

**ఏ8 గా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు**

**భూ తగాదాలే హత్యకు కారణం..?**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేధించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య కేసులో పది మందిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నాగవెల్లి రాజలింగమూర్తిని హత్య చేసిన ఘటనలో 10మందిపై కేసు నమోదు కాగా, 7 గురు రేణికుంట్ల సంజీవ్ (36), పింగిలి



సెమంత్(22), మోరే కుమార్(35), కొత్తూరు కిరణ్(38), రేణికుంట్ల కొమురయ్య(60), దాసరపు కృష్ణ(45), రేణికుంట్ల సాంబయ్య (65)ను అరెస్టు చేశామని వెల్లడించారు. అలాగే మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు(44), పుల్ల నరేష్(32), పుల్ల సురేష్(35) పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ హత్యకు సహకరించి పరారీలో ఉన్న ముగ్గురిని కూడా అరెస్టు చేయడం జరుగుతుందని అన్నారు. అయితే భూమి విషయంలో తలెత్తిన తగాదాతో నిందితులు రాజలింగమూర్తిని కత్తులు, ఇనుపరాడ్లతో హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు ఏ1 సంజీవ్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఎకరం భూమి విషయంలో తగాధ నడుస్తుంది. మోసపూరితంగా ఆ భూమి నుండి తన పేరు మీదికి కొంత భాగాన్ని రాజలింగం అక్రమంగా రాయించుకున్నాడని కక్ష పెంచుకొని వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో తరచుగా రాజలింగమూర్తిని చంపేస్తానని తన భూమి మనకు దక్కుతుందని చెప్పాడు. అందుకోసం సరైన సమయం కోసం వేచి చూస్తున్నానని తన సమీప బంధువులతో చర్చించాడు. ఈ విషయంలో సహకరిస్తే ఆ భూమి నుండి మనందరం పంచుకుందామని ఒప్పందం కుదుర్చుకున్నారు. రాజలింగాన్ని చంపాలన్న తన ప్రణాళికని గతంలో మునిసిపల్ వైస్ చైర్మన్ గా పనిచేసిన కొత్త హరిబాబు దగ్గరికి వెళ్లి వివరించగా ఆ నా కొడుకును చంపేయరా బేయిల్ ఖర్చులు మిగతావి ఏమైనా ఉన్న నేను చూసుకుంటానని అన్నాడు. లాయర్ సంజీవరెడ్డి చనిపోయాక వీడు నా వెంట పడుతున్నాడు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర భూమిని నాకు కూడా రాకుండా చేయాలని చూస్తున్నాడని చెప్పాడు. రాజలింగమూర్తిని ఎట్లాగైనా చంపేయాలని దాదాపు రెండు నెలల క్రితం రేణిగుంట్ల సంజీవ్, మోరే కుమారులు ఇద్దరు కలిసి వరంగల్ లోని కాశిబుగ్గ ప్రాంతంలో రెండు కత్తులు ఒక రాడు కొనుగోలు చేసి వాటిని తీసుకొచ్చి సంజీవ్ ఇంటిదగ్గర దాచి పెట్టారు. ఈనెల 19 న సంజీవ్ కోర్టుకు పేసికి వెళ్లి అక్కడ రాజలింగం మూర్తి కూడా కనబడ్డాడు. ఈరోజు ఎలాగైనా రాజలింగమూర్తిని చంపుదామని వారికి చెప్పాడు. అందుకోసం దాసారపు కృష్ణ నరేష్ లకు రాజలింగమూర్తి కదలికలను గమనించి వెంటవస్తు మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా సంజీవ్ వారిని కోరాడు. సంజీవ్, కొత్తూరు కిరణ్, మోరే కుమార్, బబ్లు ఈ నలుగురు ఇంటిదగ్గర దాచిన కత్తులు రాడు తీసుకొని వచ్చి మృతుని ఇంటి సమీపంలో కాపుకాసి రాజలింగ మూర్తిని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీ క్రాస్ మీద సాయంత్రం 6:45 గంటల ప్రాంతంలో అంబేద్కర్ సెంటర్ నుండి కేర్ మెడికల్ షాప్ నుండి మోటార్ సైకిల్ మీద బయలుదేరిన తన ఇంటికి వెళ్తుండగా ఇదే విషయాన్ని దాసరపు కృష్ణ సంజీవ్ కు మిగతా వాళ్లకు తెలిపాడు. రాజలింగమూర్తి తన ఇంటికి సమీపంలో చేరి టర్నింగ్ వద్దకు రాగానే ఒకసారిగా బండికి అడ్డం తిరిగి కల్లలో కారం చల్లి అకస్మాత్తుగా దాడి చేసి వారి వెంట తెచ్చుకున్న కత్తులు ఇనుపరాడుతో విచక్షణ రహితంగా దాడి చేసి పొట్ట భాగంలో కత్తులతో పొడిచి తీవ్ర గాయాలతో రాజలింగమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్పీ వివరించారు. రాజలింగమూర్తి చనిపోయాడని నిర్ధారించుకొని వెంటనే అక్కడనుండి నలుగురు వచ్చినటువంటి మోటార్ సైకిల్ పైన పరారు అయ్యారని అన్నారు. ఒకే బైక్ పై 5 ఇంక్లైన్ రోడ్డు ద్వారా పరకాల వైపు పారిపోతూ శ్యామ్ నగర్ స్టేజి వద్ద చేరుకున్నారని, అక్కడ తన సమీప బంధువైన కలువల శ్రీనివాస్ ఆగి ఉండడాన్ని గమనించి తన వద్దకు వెళ్లి తన ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని ఇంటికి కాల్ చేసుకోవాలని శ్రీనివాస్ ఫోన్ తీసుకొని కొత్త హరిబాబుకు కాల్ చేసి అనుకున్న ప్రకారం పని పూర్తి చేశామని డబ్బులు పంపమని అడిగినట్లుగా పోలీస్ ఇన్వెస్టిగేషన్లో వెల్లడైనట్లు ఎస్పీ వివరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఫైవ్ ఇంక్లైన్ చెక్ పోస్ట్ వద్ద సాయంత్రం 6: 30 గంటలకు అందరూ కలుసుకొని డబ్బులు సమకూర్చుకొని పోలీసు వారికి దొరకకుండా పారిపోదామని మాట్లాడుకొనుచుండగా నమ్మదగిన సమాచారం మేరకు వారందరినీ పట్టుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పేర్కొన్నారు. నిందితుల నుండి నేరానికి ఉపయోగించిన 2కత్తులు,1 రాడు,7 మొబైల్ లని, 5 ద్విచక్ర వాహనాలను రక్తపు మరకల బట్టలను స్వాధీనం పరుచుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును ఛేదించిన భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ నేతృత్వంలో పోలీస్ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో ఈ సమావేశంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, చిట్యాల సిఐ మల్లేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి గణపురం, రేగొండ, టేకుమట్ల ఎస్సైలు సాంబమూర్తి, రమేష్, అశోక్, సందీప్, సుధాకర్, రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాపయ్యపేటలో ఎమ్మెల్యే దొంతి విస్తృత పర్యటన

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు గ్రామంలోని కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ చేపట్టారు. అలాగే గ్రామ సమీపంలోని పాకాల వట్టెవాగును సందర్శించారు. గతంలో నిర్మాణం చేపట్టిన సుద్దరేవుల ఆనకట్టను పరిశీలించారు. కాగా ఈ ప్రాంతంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. కాగా రైతుల సంక్షేమం కోసం బ్రిడ్జి లైన్ ఏర్పాటు చేసేందుకు హామి ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇవే కాకుండా పాపయ్యపేట ప్రాంతంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు వంటి అనేక విషయాలను స్థానికులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నియోజకవర్గ నాయకులు, జిల్లా, మండల బ్లాక్ గ్రామస్థాయి బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుందర్‌రాజ్‌యాదవ్ గెలుపు కోసం మెపా ముమ్మర ప్రచారం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదాన్ని బలపరిచి సుందర్‌రాజ్‌యాదవ్ గెలుపు కోసం చెన్నారావుపేట మండల కేంద్రంలో మేపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ఆధ్వర్యంలో మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు మండల కేంద్రంలోని పలువురు ఉపాధ్యాయులను కలిసి ముమ్మర ప్రచారాన్ని చేశారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సుందరరాజుయాదవ్ గెలుపే బీసీల గెలుపు అని ఇంటింట ప్రచారాన్ని సుడిగాలి పర్యటన సాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, నీరటి రాజుముదిరాజ్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీల ప్రాధాన్యత అవసరమని మన వాదాన్ని గెలిపించాలని, సీరియల్ నెంబర్ 19లో సుందర్‌రాజ్ యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం కృష్ణ, హంస ప్రతాప్, అనిల్, రాజు, రామచందర్, సాయిమల్లు, రవీందర్‌లతో పాటు, పలు కళాశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ మోహన్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*




కాకతీయ విశ్వవిద్యాలయంలో హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో అధ్యాపకులు డాక్టర్ వడ్డేపల్లి మోహన్‌ను మహాత్మ జ్యోతిరావుపూలే హాస్టల్ జాయింట్ డైరెక్టర్ గా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ మోహన్ కు అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కేయూ దూరవిద్య ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం 2025-26 అకాడమిక్ సంవత్సరానికి వివిధ కోర్సులకు సంబంధించిన డిగ్రీ, పిజీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేసామని దూరవిద్య కేంద్ర సంచాలకులు పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23నుండి మార్చి 25 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ప్రవేశాలు పొందవచ్చని, మిగతా వివరాలకు ఎస్‌డిఎల్‌సిఇ వెబ్‌సైట్లో చూడగలరని వారు కోరారు.

## రైతుల సమస్యలపై మాజీ మంత్రి ఎర్రబెల్లి స్పందన

పాలకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : పాలకుర్తి మండలంలోని శాతపురం గుండా వెళ్లే 4ఎల్ కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లులేక ఎండిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం అటువైపు



వెళుతున్న మాజీ మంత్రివర్యులతో రైతులు తమ గోడు వెళ్ళబోసుకోగా వారి సమస్య తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులను ఫోన్లో విజ్ఞప్తి చేశారు. గతంలో ఎండాకాలం కూడా చెరువులు మత్తడిపడేవని, కాంగ్రెస్ రావడంతోనే కష్టాలు తప్పవని అన్నారు. నియోజకవర్గంలో సుమారు వేయిఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్ల విడుదల చేయాలని ఎర్రబెల్లి కోరారు. రైతులు అధైర్యపడద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## రేపుజరిగే మహాచండీ యాగం విజయవంతం చేయాలి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : ఈ నెల25(మంగళవారం)న నిర్వంహిచే మహచండీ యాగంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహకులు ఎద్దు ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బచ్చన్నపేట మండలకేంద్రం శివారు గ్రామమైన ఎద్దుగుడెం(రాంనగర్) శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం సప్తమ వార్షికోత్సవం సందర్బంగా 111హోమ గుండాలతో కూడిన మహచండీ యాగంను వైదిక నిర్వహకులు కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, గ్రామపురోహితుల అర్వపల్లి శ్రీకృష్ణశర్మ నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 25న భక్తులందరూ అధికసంఖ్యలో పాల్గొని మహాచండీయాగం విజయవంతం చేయాలని కోరారు. యగ్నంలో పాల్గొనే దంపతులు శ్రీరామలింగేశ్వర సహిత సితారామాంజనేయ స్వామి దేవాలయం కమిటి వారిని సంప్రదించాలని కోరారు.

## అ"పూర్వం" విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : బచ్చన్నపేట మండలకేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. బచ్చన్నపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన 2005-06 పదవతరగతి విద్యార్థులంతా ఒక్కచోట చేరారు. బడిలో తాము చదువుకున్న జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీవితంలో వచ్చేకష్టాలను నిచ్చెనలుగా మార్చుకొని ఎదగాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పిల్లల పెంపకంపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది కేవలం వేడుకగా ఉండొద్దని, తోటి విద్యార్థులకు, చదువుకున్న బడికి తోచినంత సాయం చేసేలా ఉండాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు డీవీఎల్ఎన్ మూర్తి, మురళి, రాజేందర్, హిమబిందు, పి.చంద్రశేఖర్ రావు, బి.ఆంజనేయులు, పృధ్వీరాజ్, బాలకిషన్, సురేశ్ బాబు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు శ్రీకాంత్‌రెడ్డి, కవిత, రమేశ్ రెడ్డి, షరీఫ్, జి.నాగరాజు, డి.నాగరాజు, సురేశ్, చంద్రశేఖర్, రమాతార పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా అణిచివేత పై చెక్ పోస్ట్ ల తనిఖీ

### -- జోనల్ డిసిపి సలీమా

కమలాపూర్, ప్రభాత వార్త: ఆదివారం కమలాపూర్ మండల ప్రాంతంలో జోనల్ డిసిపి సలీమా అక్రమ ఇసుక రవాణా అణిచివేత పై చెక్ పోస్ట్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. ఇసుక రవాణాను పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి స్థాపించబడిన అంబాల, భీంపెల్లి క్రాస్ రోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన





చెక్‌పోస్టులపై ఈ తనిఖీ చేపట్టారు. తనిఖీ సమయంలో డిసిపి సలీమా చెక్ పోస్టులను పరిశీలించారు. అక్రమ ఇసుక రవాణాను నివారించడానికి విధానాలను సమీక్షించారు. ఇసుక మైనింగ్ కార్యకలాపాలకు ప్రసిద్ది చెందిన అంబాల, నెరేళ్ళ వాగు ప్రాంతాలను కూడా ఆమె పరిశీలించింది. తనిఖీ తరువాత డిసిపి సలీమా చెక్ పోస్ట్ లను బలోపేతం చేయడానికి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూసుకోవటానికి అధికారులకు సూచనలు జారీ చేశారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను నివారించడానికి ఈ ప్రాంతంలో కఠినమైన అప్రమత్తత అమలు యొక్క అవసరాన్ని ఆమె వివరించి చెప్పింది. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**-- భీంపల్లిలో అక్రమ ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు పట్టివేత...**

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామ శివారులో అవసరమైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సిఐ హరికృష్ణ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: ఈనెల 27 న జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ఫాసిస్టు బిజెపి ని ఓడించాలని అన్నారు. సమగ్ర కుల గణన ద్వారా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషి చేస్తున్న కాంగ్రెస్ కు అండగా వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, నాయకులు మోరె గణేష్, కర్రె సతీష్ యాదవ్, పల్లెర్ల శ్రీనివాస్, సయ్యద్, పర్లపెల్లి శ్రీలత, అనిల్, శ్యాం, తీర్థాల కుమార్, జంపన్న, శ్రీకాంత్, ప్రభాస్, కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి సరోత్తంరెడ్డి

నర్మెట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :



టిపియుఎస్ బలపరిచిన అభ్యర్థి పులిసరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిపియూఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చల్ల తిరుపతిరెడ్డి వంగ మల్లారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూసిని వేణుగోపాల్ ఆదివారం నర్మట మండలంలో వివిధ గ్రామాలలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఉపాధ్యాయుల సమస్యలపట్ల జీవోలపట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి సరోత్తంరెడ్డి అలాంటి వారికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల సిద్దులు భక్తులు నరేందర్ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి..

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీ అందిద్దాం..

### కాంగ్రెస్ నేత ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ.. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలైన కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించిన ముఖ్య ఎన్నిక అని, నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చేపిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తే, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులతో పాటు 317 జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పనకు కాంగ్రెస్ ప్రభుత ్వం చిత్తశుద్ధిగా ఉందని, ఇటీవల దావోస్ పర్యటనలో లక్ష డబ్బైవేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నేడు సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించే పట్టభద్రుల కరీంనగర్ బహిరంగ సభను పట్టభద్రులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, దేశిని కోటి, పుల్లూరి సదానందం, నేరేళ్ల మహేందర్, ఇమ్రాన్, లంకదాసరి లావణ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ఒపాల్గొన్నారు.

## సోలార్ సొల్యూషన్స్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో ఆదివారం సోలార్ సొల్యూషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని కోటేశ్వర రావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బిజెపిని గెలిపించాలి

కట్టంగూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



తెలంగాణలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్, జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వారు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధ్యా యులను కలిసి సరోత్తమ్ రెడ్డికి ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల బిజెపి సీనియర్ నాయకులు చెన్నకేశవ రెడ్డి, బెజవాడ సంతోష్, బూత్ అధ్యక్షులు కంబాలపెల్లి సైదులు, అంతటి రాజు, పబ్బు వినయ్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు

కొండమల్లేపల్లి,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మెండే శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటని టిపిసిసి సభ్యుడు,పిఏసిఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి అన్నారు.పెండ్లిపాకల గ్రామానికి చెందిన మెండే శ్రీనివాస్ శనివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న వేణుధర్‌రెడ్డి పెండ్లి పాకల గ్రామానికి చేరుకుని శ్రీనివాస్ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించినవారిలో మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్,మాజి ఉప సర్పంచ్ వెంకటనర్సింహా, బచ్చున బోయిన అనిల్‌కుమార్ యాదవ్,శేఖర్,పాకల లక్ష్మయ్య,మేకల నర్సింహా,తదితరులు ఉన్నారు.

## మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా వెంకటమ్మ

కొండమల్లేపల్లి,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన కంభంపాటి రెండవసారి మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా నియామక పత్రం అందుకున్నట్లు తెలిపారు.అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అలకలాంబ ఆదేశాలమేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మేగిలి సునితారావు తనకు హైద్రాబాద్ గాంధీభవన్‌లో అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే బాలు నాయక్, గోపగాని మాధవిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో గడపగడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేసినట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23



అక్కెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20082009 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరినీ కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో గురువులు శ్రీనివాస్ రెడ్డి,కూరెళ్ళ శ్రీనివాస్,నర్సింహా చారి, చారి,అనంత చారి, వెంకటేశ్వర్లు అలనాటి విద్యార్థులు శిరబోయిన రాజు యాదవ్, అక్కెనపల్లి శ్రవణ్, దైద అనిల్,మత్స్య సురేష్, అశోక్, సత్యనారాయణ, రఫీ, రాణి, రజిత, రాధిక, మమత,మంజు,అంజు,శ్యామల,రాజేశ్వరి పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన వడ్త్య రమేష్‌నాయక్

కొండమల్లేపల్లి,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి ఆంధ్రజ్యోతి పత్రిక విలేఖరి శ్రీనివాస్ యాదవ్ తన చిన్నారుల నూతన పట్ట వస్త్రాలకంరణ వేడుకను మండలంలోని జనప్రియ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దుబ్బ జల్లయ్య కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

మునుగోడు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మునుగోడు మండల కేంద్రానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు దుబ్బ జల్లయ్య దశదిన కర్మ సందర్భంగా కార్యక్రమంలో మునుగోడు మండల అధ్యక్షులు జానయ్య ఆదివారం మండల బిజెపి కార్యకర్తలతో కలిసి పాల్గొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన కార్యకర్తల సహకారంతో 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిదంగా మండల ఉపాధ్యక్షులు వీరమల్ల సురేష్‌గౌడ్ తనవంతు సహాయంగా 10 వేల రూపాయలను జల్లయ్య కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్‌గౌడ్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్‌గౌడ్,బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్,మండల దళితమోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా నాయకులు పగిళ్ల భిక్షం,బిజెపి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య,మండల నాయకులు బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉచిత చికెన్ మేళ

నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23



నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో వెన్కాబ్ చికెన్ వారి చికెన్ అండ్ ఎగ్ (ఉచిత పంపిణీ) మేళా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్త యాదవ్ మాట్లాడుతూ రైతులు పెంచే కోళ్ల ఫారా లోని చికెన్ తింటే ఎలాంటి అనారోగ్యానికి కురికారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్ రైతు చికెన్ సెంటర్ యాల్ల వెంకన్న యాదవ్ ,నార్కట్పల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేడ బోయిన నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు ఆర్థిక సాయం

నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి ఎల్లందుల లింగస్వామి (కిట్టు) కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ నెంబర్ సూర అశోక్ ఎల్లారెడ్డిగూడెం లో డప్పు కళాకారులు తీసుకుంటున్నటువంటి డప్పు శిక్షణ కార్యక్రమానికి తమ వంతు సహాయంగా 20 వేల రూపాయలు ముగింపు రోజు భోజనం ఏర్పాటు చేయడం కోసం సహకరించడం జరిగింది వారికి ఎల్లారెడ్డిగూడెం డప్పు కళాకారుల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

## గ్రామదేవతల గుడుల“నిర్మాణానికి పలువురు ఆర్థిక సాయం



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23** చౌటబావి గ్రామస్తులు సోమ లక్ష్మారెడ్డి రు.10,000, సోమ సుధాకర్ రెడ్డి రు.5,000, సామ సోమిరెడ్డి రు. 5,000, సామ నర్సిరెడ్డి రు. 10,000, కళ్లెం ముత్యంరెడ్డి రు.10,000, సోమ అనంతరెడ్డి రు.20,000, సోమ అంజిరెడ్డి రు.10,000, ముద్ర బోయిన ఐలయ్య రు.10,000, పైళ్ల లింగారెడ్డి రు.10,000, సోమ సుఖేందర్ రెడ్డి రు.10,000, పైళ్ల వెంకటరెడ్డి రు. 5,000 విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామదేవతల గుడుల నిర్మాణ కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, రాధారపు భిక్షపతి, మాట్లాడుతూ గుండ్ల నిర్మాణానికి సహకరిస్తున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో లింగాల రాములు, సామ కొండల్ రెడ్డి, ఇడుకుళ్ళ బిక్షమయ్య, మిర్యాల రాములు, జనిగ బిక్షం, పుల్లెంల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి డిమాండ్





*కట్టంగూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

పంట ఎండిపోయిన నష్టపోయిన రైతులను తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మండలంలోని మునుకుంట్లలో ఎండిపోయిన పంట పొలాలను టిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ మాట్లాడుతూ మూసి పరివాహక ప్రాంతం కింద ఉన్న పంటలు ఎండిపోతున్నాయని, మూసి నుంచి సరిగ్గా నీరు రాక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా ప్రతి గ్రామంలో వర్షాలు లేక సరిపడా నీరు లేక పొలాలు ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడే లేడు అన్నారు. ఎకరానికి రూ.35 వేలు ఖర్చుపట్టి .దాదాపు 2 నెలలు అయినాక పంట పొట్టకొచ్చిన తరుణంలో పూర్తిగా ఎండిపోయే పరిస్థితి దాపురించిం దన్నారు. నల్గొండ జిల్లా మొత్తం పొలాలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండి పోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్టు చిరుమర్తి వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎకరం లోపు ఉన్న రైతుల సంఖ్య 22,55,181గా గుర్తించి రైతు బంధు అందించామని కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు అంటూ, ఎకరం ఉన్న రైతులకు అంటూ ఇప్పటి వరకు 21,45,330 రైతులకే రైతు భరోసా వేసిందని అంటే 1,09,851 మంది రైతులకు కోత విధించి రైతు భరోసా ఎగ్గొట్టి ఉందన్నారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గోరంత, చెప్పకునేది కొండంత అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో రైతుకు ఎకరానికి 17,500 చొప్పున బాకీ పడింది.. ఈ బాకీని, కోత పెట్టిన 1,09,851 మంది రైతులకు వెంటనే రైతు భరోసా వేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో కరెంట్ సరిగ్గా లేక మోటార్లు, స్టార్టర్లు కాలి పోతున్నాయని, పొలాలు ఎండి పోవడంతో రైతులు ఆందోళన చెందు తున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్లతో సర్వే జరిపించి పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి అని చిరుమర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామను గుండ్ల మాజీ సర్పంచి వడ్డే సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వడ్డే ఏసీ సైదిరెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు పనస సైదులు, బెల్లి సుధాకర్, నల్లమాద సైదులు, పెద్ది బాల నరసింహా గౌడ్, అంతటి శ్రీను గౌడ్, రెడ్డిపల్లి మనోహర్, అంతటి నాగేష్, గాదెపాక కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆరాధనతో శక్తి, ధైర్యం, బలం చేకూరుతుంది

**మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి**

**భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నిజరూప దర్శనం**

**పాల్గొన్న ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యే జైవీర్,**

**స్వామివారిని దర్శించుకున్న 15,000 మంది భక్తులు**



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23:** ఆంజనేయ స్వామి ఆరాధనతో ప్రతి ఒక్కరిలో శక్తి, ధైర్యం, బలం చేకూరుతుందని, వారు రామునికి శిష్యునిగా వజ్ర సంకల్ప బలం కలిగిన వ్యక్తిగా ప్రత్యేకతను చాటుకున్నారని మాజీ సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, స్వామివారి నిజరూప దర్శనం కార్య క్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించు కుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ తాను 15 సంవత్సరాల వయసు లోనే ఆంజనేయ దండకం చదివే వాడినని చెట్లు, పొదల్ల నుంచి నడుచుకుంటూ అనుమల వెళ్ళే టప్పుడు అర్ధరాత్రి కూడా స్వామివారికి మొక్కి ధైర్యం తెచ్చుకొని వెళ్లే వాడిననీ తన పాత జ్ఞాపకాలు గుర్తు చేశారు. ఆనాడు ఒక గుడిసె ఇక్కడ లేదని ఎడమ కాలువ తవ్వకాలలో ఆంజనేయ స్వామి విగ్రహం లభ్యమైతే స్వామిని ఎండలో, తర్వాత చెట్టు కింద, అటు తర్వాత ప్లాట్ ఫామ్ ఉన్న నాటి నుంచి పట్టణం దినదినాభివృద్ధి చెంది ఒక్క ఇల్లు లేని స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు ఎదిగిన మాదిరిగానే ఆంజనేయస్వామికి కూడా ఆ స్థాయిలోనే ఆరు నెలల్లోనే గుడిని నిర్మించడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మికత ద్వారానే మనస్పర్థలు లేకుండా మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందన్నారు. నంది వెలుగు బాలాజీ గురుకుల్ స్వామి, రేపల్లె, సపతి ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్ణాహుతి, సంప్రోక్షణ నిర్వహించి అనంతరం స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కలగజేశారు. ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, స్వామి వారిని దర్శించుకుని అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అతిథులను, ప్రధాన దాతలను ఆలయ పాలక మండలి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. హనుమాన్ ఉపాసకుడు ఎం.ఎస్ రామారావు మనవడు డాక్టర్ శ్రీనివాస్ స్వామి హనుమాన్ చాలీసా గురించి వివరించారు. భారీగా తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలక మండలి క్యూ లైన్లను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం కల్పించారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు సుమారు 15000 మంది అన్న ప్రసాదం స్వీకరించి వెళ్లారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో డప్పు వాయిద్యాలు, కోలాటాల నడుమ స్వామి వారి శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ చైర్మన్ మేడిపల్లి మోహన్ రావు, వ్యాపారవేత్త చిట్టిపోల్ యాదగిరి, ప్రముఖులు కాకునూరి నారాయణ గౌడ్, మలిగిరెడ్డి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, మన్నెం రంజిత్ యాదవ్, చింతల చంద్రారెడ్డి, రంగా శ్రీకర్, నకిరేకంటి రామ్మూర్తి, సోమ నరసయ్య, అల్లంపల్లి నరసింహ, విరిగినేని రామ్ రహీం, పేలపూడి బాలకృష్ణ, గౌని రాజ రమేష్ యాదవ్, వీరమల శ్రీనివాస్, కుకడపు రమేష్, మహేందర్, కార్యదర్శి వర్గాల సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, వెంపటి శ్రీనివాస్, నిమ్మల లక్ష్మారెడ్డి , కాకునూరి చిన్న నారాయణ, రామాంజిరెడ్డి, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, నేర్మటి వెంకటరెడ్డి, వీరమల్ల కృష్ణయ్య, తరి రాము, నులక వెంకట్రెడ్డి, కొమ్మన బోయిన చంద్రశేఖర్, సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ, మిట్టపల్లి శ్రీనివాస్, బందిలి పెద్ద సైదులు, చెన్నయ్య, మంచుకొండ శ్రీనివాస్, రాజు, గోవిందు, బాలరాజు, పాండు నాయక్, మధు, భాస్కర్ రెడ్డి, బచ్చు వెంకన్న, శ్రీనివాస్, పూజారులు రమణ శర్మ, మురళీ శర్మ, వెంకటాచార్యులు, భీష్మాచారి ఆంజనేయ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నెర్మటలో పెద్దమ్మతల్లి పండుగ



**చండూరు రూరల్,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెర్మట గ్రామంలో ఆదివారం పెద్దమ్మతల్లి పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు, పూనకాలతో డప్పు చప్పుళ్ల మధ్య గ్రామంలో పెద్దమ్మతల్లి గుడి వద్ద యాదవుల కులదైవం పెద్దమ్మతల్లి పండుగను అంగరంగవైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు నియోజకవర్గ టిడిపి నాయకులు అబ్బనబోయిన అంజయ్య యాదవ్ హాజరై పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో సుంకర బోయిన రేవంత్, దీక్షిత్, అబ్బనబోయిన పండు, గ్రామస్తులు ఈరగట్ల యాదయ్య, సైదులు, గ్రామపెద్దలు, మహిళలు అధిఖ సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# మునుగోడు పట్టణంలో వాకింగ్ చేస్తూ అభివృద్ధి పనుల పరిశీలన

... ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

...రోడ్డు వెడల్పు పనులపై పలు సూచనలు

....భవిష్యత్తుకు అనుగుణంగా రోడ్డు వెడల్పు నిర్మాణం జరగాలి

...కాంట్రాక్టర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే





**మునుగోడు,23ఫిబ్రవరి,ప్రభాతవార్త:** భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా రోడ్డు వెడల్పు నిర్మాణం జరగాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో వాకింగ్ చేస్తూ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా టౌన్ పోర్షన్‌లో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను క్షణ్ణంగా పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఎన్ని ఫీట్ల వరకు రోడ్డు వెడల్పు చేస్తున్నారు, భవిష్యత్తు అవసరాలకు పనికొస్తుందా లేదా అనే విషయాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు పనుల నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

# కట్టంగూర్ కోహ్లీ బుచ్చిబాబును ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ క్రికెటర్, రంజీ ట్రోఫీల్లో క్రికెట్ మ్యాచ్‌లలో జట్టు తరపున ఆడే బొడ్డుపల్లి లింగయ్య కుమారుడు బొడ్డుపల్లి బుచ్చిబాబు అలియాస్ కట్టంగూర్ కోహ్లీ వివాహ వేడుకలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహం చేసుకుంటున్నా క్రికెటర్ బుచ్చిబాబు దంపతులను ఆశీర్వదించి క్రికెట్లో మరింతగా రాణించి కట్టంగూరుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాగా బుచ్చిబాబు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో క్రికెట్ మ్యాచ్లో ఆడి మంచి నైపుణ్యం సంపాదించాడు. ఆశీర్వదించిన వారిలో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరబోయిన వెంకన్న , ముక్కామల శేఖర్, ఐతగోని నర్సింహగౌడ్, నిమ్మనగోటి లింగస్వామి, అయితగోని సైదులు గౌడ్, కైతపురం సైదులు, మద్దెల గణేష్, కొంపెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

**బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన శివగళ్ళ ఇస్తారి, మీరాల నరసమ్మ ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారి కుటుంబ సభ్యులకు ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంజూరు చేయించిన ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి లు మాట మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి పేదల పాలిట వరం లాంటిదని అని అన్నారు. వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స నిమిత్తం అందిస్తున్న నిధులను సద్వినియం చేసుకోవాలని అన్నారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడుగు,



బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ అడిగే శ్రీధర్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట మహేష్, ఆరు ముళ్ళ జహంగీర్, పల్లె జంగారెడ్డి, తుమ్మల సుదర్శన్, భువనగిరి పెంటేష్, బత్తుల చందు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన సాగిందిలా

**భువనగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సాగింది ఇలా. యాదగిరిగుట్టకు రోడ్డు మార్గంలో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం 11:15 నిమిషాలకు కొండపైకి చేరుకున్నారు. నేరుగా కొండపైన యాగశాలకు 11:24 నిమిషాలకు చేరుకుని మహాపూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం ఉత్తర రాజగోపురం నుంచి 11:28 నిమిషాలకు ఆలయ ప్రకారం లోకి చేరుకున్నారు మెట్ల మార్గం లో ఆలయం పైకి 11:30 నిమిషాలకు చేరుకున్నారు. 11:31 నిమిషాలకు ప్రోటోకాల్ ప్రకారం స్వామివారి ఆలయం పైకి చేరుకోవడానికి వచ్చిన ప్రముఖులతో కొద్దిపాటి ఘర్షణ వాతావరణం నెలకొంది 11:32 నిమిషాలకు స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించారు అనంత దివ్యవిమాన స్వర్ణగోపురంపైకి 11:33 నిమిషాలకు చేరుకున్నారు. 11.33 నుంచి11:56 నిమిషాల వరకు వరకుస్వామివారి బంగారు గోపురానికి సుదర్శన చక్రానికి మహా కుంభాభిషేకం నిర్వహించి సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. 11:58 నిమిషాలకు స్వర్ణగోపురం పైనుంచి కిందకు దిగారు . 12:00 స్వామివారి ఆలయ త్రితల రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించారు. 12:02 నిమిషాలకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. 12:03 నిమిషాల నుండి12:31 నిమిషం వరకు ఆలయంలో క్షేత్ర పాలకులను దర్శించుకుని స్వామివారి ధ్వజస్తంభాన్ని దర్శించుకుని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకుల చేత వేద ఆశీర్వచనము. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి చేతుల మీదుగా స్వామివారి ప్రసాదాలు అందజేయడం. ఆలయ ఈవో భాస్కరరావు స్వామివారి బంగారు విమాన గోపుర జ్ఞాపికను అందజేశారు. 12 :33 నిమిషాలకు పశ్చిమ రాజగోపురం గుండా ఆలయం బయటకు వచ్చారు. 12:35 నిమిషాలకు లిఫ్ట్ మార్గంలో అతిథి గృహానికి చేరుకున్నారు. 12:37 నిమిషాలకు అతిథి గృహంలో ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. 1:05 నిమిషాలకు సమావేశం ముగిసింది 1:08 నిమిషాలకు రోడ్డు మార్గంగుండా హైదరాబాద్ తిరుగు ప్రయాణం చేశారు

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మండలంలోని మహాదేవపురం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీల్లో గెలుపొందిన టీములకు బహుమతి ప్రధానం చేశారు. విన్నర్ గా మహాదేవపూర్ రాక్స్, రన్నర్ ఆఫ్ మాస్టర్ ఎలెవన్ జట్లు గెలుపొందాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దా రుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు గాండ్ల నాగేష్, నాయకులు వెంగళ ప్రతాపరెడ్డి, చెవుల సత్తిరెడ్డి, ఎలిమినేటి స్వామి రెడ్డి, పద్మా రెడ్డి, వెంకట్రాంరెడ్డి, జహంగీర్, నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండల్, రమేష్, రవీందర్, వంశీ, ఆర్గనైజర్లు అఖిల్, వెంకటేష్, రవీందర్, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు. చిన్న రావులపల్లి లో..



మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలలో భాగంగా క్రికెట్ సిపిఎల్ 5 టోర్నమెంట్ ను ఆదివారం ప్రారంభించారు. మాజీ వైస్ ఎంపీపీ గోరుగంటి బాలచందర్, ధర్మకర్త పబ్బతి రాంప్రసాద్, నాయకులు సోమారం శంకర్, అంబేపు శివుడు, కుమిరే శ్రీకాంత్, బాలరాజు, కొమిరే శ్రీహరి, ఆర్గనైజర్ భాను, పప్పీ తదితరులు ఉన్నారు.

## ఫాతిమా పాఠశాలలో ఘనంగా 21వ వార్షికోత్సవం

**తిరుమలగిరి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలోని ఫాతిమా పాఠశాలలో 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నాగారం సిఐ ఈ రవి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని అన్నారు. విద్యార్థులు కష్ట పడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు మార్గాన్ని ఎంచుకోకుండా మంచి మార్గంలో పయనించాలన్నారు నేడు యువత గంజాయి డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలన్నారు నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు అని ఆయన అన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమా లు అందరినీ అలవించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సీహెచ్ బాలరాజు, ప్రిన్సిపాల్ టి.రాము, కార్యదర్శి స్లీవరాణి, ఏఓ సీహెచ్ ఆంథోని, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనుసూయ రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వికలాంగులను విచారించిన ఆర్ఐ

**తిరుమలగిరి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన ఇద్దరు వికలాంగులకు పెన్షన్ రావడంలేదని సీఎంఓలో దరఖాస్తు చేసుకోగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్ విచారించాలని ఆర్ఐ మగ్దూం బాబాను ఆదివారం గ్రామానికి పంపించారు. గ్రామానికి చెందిన నక్క లింగమల్లు 2021లో విద్యుత్ షాక్ తో రెండు చేతులు,ఒక కాలు పూర్తిగా కోల్పోయారు. అలాగే బందెల అరవింద్ 2021 లో కారు ప్రమాదంలో వెన్నుపూస కుతీవ్ర గాయాలై రెండు కాళ్లు సత్తుపడి మంచానికి పరిమితమైనారు. వీరిద్దరూ ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న వీరిద్దరికీ వికలాంగుల పెన్షన్ రాకపోవడంతో సీఎంఓలో దరఖాస్తు చేశారు. అక్కడి నుండి ఆదేశాలు రావడంతో గ్రామానికి వచ్చి విచారించి వాస్తవమని ఆర్ఐ మగ్దూం బాబా తాసిల్దార్ హరిప్రసాద్ ద్వారా కలెక్టర్ నివేదిక సమర్పించనున్నారు.

# భువనగిరి వార్త

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



మండలంలోని జైనపల్లి గ్రామానికి చెందిన యువకుడు మోతె నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి బాధపడుతూ మృతి చెందాడు. నరేష్ మృతితో అతని కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను చూసి ఆర్థిక సహాయం అందజేసేందుకు తోటి మిత్రులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను ఆదివారం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నక్కిర్త విష్ణు,నక్కిర్త రమేష్, మొరిగాడి భాను, సోం లింగం, మొరిగాడి ప్రకాష్, నకిర్త హరిబాబు, బత్తుల జహంగీర్ బాబు, నక్కిర్త కుమార్, కుతాడి ఉపేంద్ర, బుడిగ యాకుబ్, నక్కీర్త మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపురంలో గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



:భువనగిరి మండలంలోని బస్వపురం గ్రామంలో ఆదివారం గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షునిగా బిఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ బికశపతి గౌడ్, ఉపాధ్యక్షులుగా దుసారి మైసయ, కోశాధికారిగా మచ్చ వెంకనర్సు గౌడ్, డైరెక్టర్లుగా రామ్పల్లి, భాస్కర్ గౌడ్, పెద్ద గౌడ్, మచ్చ జంగయ్యగౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు అధ్యక్షునిగా ఎన్నికైన మచ్చ బిక్షపతి గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమములో తాజా మాజీ సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ మచ్చ తిరుపతి, దుర్గతి చంద్రమ్మ,శ్రీను, రసాల శ్రీశైలం, ఉడుత శ్రీను, వెంకటయ్య, భూపాల్, గోపాల్, చంద్రమోళి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

**మద్దిరాల/ ఫిబ్రవరి 23: ప్రభాతవార్త**

:మొదటి పుట్టినరోజు వేడుకలు బంధుమిత్రుల మధ్య , పెద్ద పెద్ద మండపాల్లో జరుపుకోవడం సర్వ సాధారణం, మారుమూల ప్రాంతమైన రెడ్డిగూడెం గ్రామ నివాసి గుండాల నవీన్స్వాతి దంపతుల ఏకైక కుమార్తె సుదీక్ష మొదటి పుట్టినరోజు వేడుకలు దూరాజపల్లి చార్లెట్ అనాథ పిల్లల ఆశ్రమం లో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ పిల్లలకు భోజనం తో పాటు నోటు పుస్తకాలు, పెన్నులు పంచడం మంచి అనుభూతి చెందినామని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచామని తెలిపారు. ఈ వేడుకల్లో గుండాల సందీప్,మానస మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.



## మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర గొప్పది

<u>*మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*</u>

మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటి సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. అదివారం పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో విద్యార్థులకు మూఢ నమ్మకాలపై సైన్స్ ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జన విజ్ఞానవేదిక తెలంగాణ రాష్ట్రపిలుపు మేరకు సైన్స్‌పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా జెవివి అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రంగంలోసైన్స్ పాత్ర ఎంతో గొప్పదని, దానిని వినియోగించుకొని విద్యార్థులు సైన్స్ దృక్పతాన్ని



పెంపొందించుకోవాలన్నారు. మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం చేయడమే ఏకైక మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెవివి జిల్లా కార్యదర్శి గంగాధరి భద్రయ్య, కళాశాల ఇంచార్జి నాగకల్యాణి, కోటేశ్వరి,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యకు పూజలు చేసిన ప్రముఖ దర్శకుడు ఎన్ శంకర్

<u>*మాడుగులపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాత వార్త*</u>

.ఫిబ్రవరి 26న బుధవారం నాడు,జరగబోయే "మహాశివరాత్రి " పర్వదినం సందర్భంగా, ఆదివారం నాడు ప్రముఖ సినీ దర్శకుడు నిమ్మల శంకర్ దంపతులు,చిరుమర్తి గ్రామం లోని ప్రసిద్ధ " శ్రీ వరాల సోమేశ్వర స్వామి" ఆలయ సింహద్వారం నందు ప్రతిష్ట చేసి, కొబ్బరి కాయ కొట్టిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పెన్నా సత్యనారాయణ శాస్త్రి చేతుల మీదుగా అమ్మ వార్లకు, నూతన పట్టువస్త్రాలు, ముత్యాల తళంబ్రాలను అందచేసిన శంకర్ దంపతులు, ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ ఆనవాయితీ ప్రకారం దంర్శకుడు శంకర్ అమ్మవార్లకు సవ ర్పిoచడం జరిగిందని, అందుకు ఆ శివయ్య ఆశీస్సులు ఎల్లవేళలా వారికి కలగాలని ఆశీర్వదించారు. ఈ కారక్రమం లో, పూజారి కూరెళ్ల వెంకట చారి, గొట్టిపర్తి బుచ్చయ్య ,తాళ్ళ పల్లి మిన్నయ్య, నెమోజు ఉపే oద్ర చారి, శంకరా చారి, నాగచారి, నక్క ఉపేందర్, కొండా వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా పూర్తిగా అందేది ఎప్పుడు

<u>*వేములపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఏటా అందించే రైతు భరోసా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతు భరోసా పథకం రైతులకు అందని ద్రాక్షలాగా మారిందని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన అన్నారు.ఆదివారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగానికి ఇప్పటివరకు మూడు విడతలుగా మూడు ఎకరాల వరకు రైతు బంధు నిధులు విడుదల చేశారన్నారు.కానీ కొంతమంది రైతులకు ఎకరం అరెకరం వరకే డబ్బులు జమ అయ్యాయని తెలిపారు.అందులోనూ రెండు ఎకరాలు ఉన్న రైతులకు పూర్తి స్థాయిలో డబ్బులు పడలేదని అంటున్నారు.మూడు ఎకరాలు ఉన్న రైతు పాస్ బుక్ లో రెండు,మూడు సర్వే నెంబర్లు ఉంటే ఒక సర్వే నెంబర్ కు పడితే మరో సర్వే నెంబర్ కు పడకపోవడం గమనార్హం.ఒకే రైతుకు చెందిన మూడు ఎకరాలకు కూడా పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ కాకపోవడం ప్రభుత్వం మరియు వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం అన్నారు.దీని గురించి సంబందిత వ్యవసాయ అధికారులను అడిగితే సాంకేతిక లోపం అని కాలం వెల్లబుచ్చుతున్నారు.అయితే గత ప్రభుత్వంలో లేని సాంకేతిక లోపం ప్రస్తుత ప్రభుత్వంలో ఎందుకు ఉంది అంటూ రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల ప్రారంభించి నెల రోజులు గడుస్తున్న కూడా ఇంకా పూర్తి స్థాయిలో భరోసా నిధులు జమ



కాకపోవడం వలన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు.మరోవైపు ప్రభుత్వం మార్చి 31 వరకు వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా అమలు చేస్తామని ప్రకటించారు కానీ అది సాధ్యమవుతుందా లేదా అనే సందేహం ప్రతి రైతు లోను ఉందన్నారు. అదేవిధంగా రైతు భరోసా పేరుతో రుణమాఫీ ఊసు ఎత్తే పరిస్థితి లేదని రైతులు నిట్టూర్చే పరిస్థితి ఉందన్నారు.రైతు రుణమాపీ కూడా పూర్తి స్థాయిలో అందించకపోవడం వలన రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ,పాలక వర్గాలు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మార్చి 31 వరకు రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాదూరు శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్,మండల నాయకులు పతాని శ్రీను,అయితగాని విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న డిసిసిబి మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి

<u>*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రంలోని పిఎస్ గార్డెన్స్‌లో జరిగిన మండల సమైక్య ఏపిఎం కోడపర్తి కిరణ్ శోభ కూతురు రమ్యశ్రీ నాగరాజుల వివాహం, ఎమ్మెన్నార్ గార్డెన్స్‌లో సింగారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మందుల పరశురాములు కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న డిసిసిబి మాజీ చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, టిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు చుంచు నాగరాజు, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, టీఆర్ఎస్వీ పట్టణ నాయకులు హైమద్, రమేష్, స్థానిక నాయకులు ఉన్నారు.



## కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

<u>*చౌటుప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*</u>



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 18వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్‌కె కన్వెన్షన్ హాల్‌ను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో రానున్న రోజుల్లో నగర వాతావరణం నెలకొననుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తాజా వార్డు మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -జిల్లా కమిటి సభ్యులు జగన్‌నాయక్

<u>*మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*</u>



విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటి సభ్యులు మూడవత్ జగన్‌నాయక్ అన్నారు. అదివారం స్థానికంగా అయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పెండింగ్‌లోఉన్న స్కాలంషిప్‌లు, ఫీజురీ యంబం స్‌మెంట్ కొరకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈనెల 19,20 తేదీల్లో జరిగిన ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 45వ మహాసభల్లో నూతన జిల్లా కమిటిని 28మందితో ఎన్నుకున్నారు.

## భవానీ యూత్ ఆధ్వర్యంలో శ్రీశైలంగౌడ్‌కు ఘన సత్కారం

<u>*చౌటుప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*</u>



చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఐదేళ్ల పదవిని పూర్తి చేసుకున్న 19వ వార్డు మాజీ కౌన్సిలర్ బత్తుల శ్రీశైలంగౌడ్‌ను ఆదివారం భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ 19వ వార్డు అభివృద్ధిలో వెనుకబడి ఉందని, తాను కౌన్సిలర్‌గా గెలుపొందిన తర్వాత ప్రతి వార్డుల్లో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల సహకారంతో మరిన్ని సేవలు చేయడం కోసం తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమోని గోవిందరాజు, పాండు, మామిడి రాములు, సురేష్, శివాజీ, ఎం.రాకేష్, యాట సంతోష్, మామిడి శివకుమార్, గడ్డం రఘుపతి, గఫార్, వర్కాల రోహిత్, అన్నెమోని శివకుమార్, డాకోజి అజయ్, సాయి తదితరులున్నారు.

## బాల్య మిత్రునికి ఆర్థిక సాయం

<u>*మోత్కూర్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*</u>



చిన్ననాటి నుండి మిత్ర స్నేహం పదో తరగతి వరకు కొనసాగి ఆనందంగా గడుపుతున్న మిత్రునికి జిట్ట రామచంద్రు వారి దంపతులకు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి మిత్రులు మేమందరం నీకు ఉన్నాము నువ్వు అధైర్య పడకని డబ్బు కన్న మిత్రబృందం గొప్పది అని చాటి చెప్పారు మోత్కూర్ చిన్ననాటి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు అందరూ కలిసి 32 వేల 116 రూపాయలు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు స్నేహితులు అండగా నిలిచినందుకు జిట్ట రామచంద్ర ప్రభాతవార్తతో ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పోచం సోమయ్య ఆర్ఎస్ శ్రీనివాసు వాసం ప్రసాదు చందు మెరుగు రాజశేఖర్ వెంకట్ రమణ అంజయ్య నరసింహ శ్రీశైలం వెంకట్రెడ్డి నటరాజు లక్ష్మయ్య నరసింహ రాజు మురళి సత్యనారాయణ రెడ్డి రోజా దేవేంద్ర జిక్కి తిరుమలేశు రాజశేఖర్ సోమవారం వారికి ఆర్థిక సాయం అందించారు

## దర్శించర్ల ఉన్నత పాఠశాలకు పెయింటింగ్

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి జేఎస్ డబ్ల్యూ పెయింట్స్, శ్రీరామకృష్ణ ఐరన్ సిండికేట్ వారి సౌజన్యంతో ఆదివారం పాఠశాలకు రంగులు వేశారు. పాఠశాలకు పూర్తిస్థాయిలో రంగులు లేక పోవడంతో పాఠశాల యజమాన్యం శ్రీరామకృష్ణ ఐరన్ సిండికేట్ యజమాని శేఖర్ ను సంప్రదించడంతో స్వంతంగా పూర్తిస్థాయిలో పాఠశాల భవనానికి పెయింటింగ్ వర్కర్స్ తో రంగులను వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల విద్యాధికారి, సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి సహకరించడంఅభినందనీయమన్నారు. ఇదే విధంగా దాతలు సహకరించి ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలకు కృషిచేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్, జేఎస్ డబ్ల్యూ పెయింట్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను జయప్రదం చేయాలి

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*


జడ్చర్ల భద్రాచలం జాతీయ రహదారి లోని నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి టోల్ గేట్ యాజమాన్యం స్థానికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న సోమవారం టోల్ గేట్ వద్ద నిర్వహించేధర్నాలో సీపీఐ పార్టీ శ్రేణుల తో పాటు వాహన యజమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టోల్ గేట్ పాయింట్ నుంచి 20 కిలోమీటర్ల వరకు ఉన్న అన్ని రకాల ఫోర్ వీలర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాల్సి ఉండగా టోల్ యజమాన్యం అనుమతి ఇవ్వకుండ లోకల్ వాహనాలకు సైతం టోల్ వసూళ్లు చేస్తున్నారని అన్నారు. దానికి నిరసనగా నేడు అఖిలపక్ష ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నందున సీపీఐ శ్రేణులతో పాటు వాహనదారులు పెద్ద ఎత్తున



పాల్గొనాలని కోరారు. ఈసమావేశంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సోమగాని వెంకటేశ్వర్లు, రేఖ ఉపేందర్, కొండ అంజయ్య ఉన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శివాలయం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయాన్ని ముస్తాబు చేశారు, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో 26న ఉదయం 5 గంటలకు ప్రత్యేక అభిషేకాలు, ఉదయం 8 గంటలకు స్థానిక ప్రధాన కూడలి వద్ద గల రామాలయం నుండి శివాలయానికి బిందెతీర్థం ఊరేగింపు, 9 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము, మండపారాధన ఉదయం 10 గంటలకు రుద్ర యాగం, సాయంత్రం7గంటలకు భక్తి పాటల ఆర్కెస్ట్రా, రాత్రి 1030 శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు

## నేడు చిల్లెపల్లి టోల్గేట్ వద్ద అఖిలపక్ష ధర్నా

*నేరే5డుచర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి టోల్గేట్ యాజమాన్యం స్థానికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న ఉదయం 10 గంటలకు నిర్వహించే అ ఖిలపక్ష ధర్నా ను విజయవంతం చేయాలని సామాజిక కార్యకర్త యారవ సురేష్ పిలుపునిచ్చారు, 20 కిలోమీటర్ల పరిధిలోపు వాహనాలకు ఉచిత ప్రయాణం కల్పించాలని స్థానిక ప్రధాన కూడలి వద్ద నుండి ర్యాలీగా వెళ్లి టోల్గేట్ వద్ద నిర్వహించే ధర్నాలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు వాహన యాజమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## బంగారం చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

### రిమాండ్ రెండు లక్షల 30 వేల రూపాయల బంగారం స్వాధీనం

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*

: హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో హుజూర్ నగర్, మఠంపల్లిల లో తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి ఇంటి తాళా లు పగల గొట్టి దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితుల ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. హుజూర్ నగర్ పోలీసుస్టేషన్ లో ఆదివారం సీఐ జి. చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు హుజూర్ నగర్ పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీకి చెందిన షేక్ నాగుల్ మీరా, అలాగే పట్టణంలోని గోవిందపురం వీధికి చెందిన వీసం గోపి, ఖమ్మం జిల్లా చింతకాని మండలానికి చెందిన షేక్ అక్బర్ లు ఒక ముఠాగా ఏర్పడి తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడేవారని ఈ క్రమంలో గత నెల జనవరి 25న హుజూర్ నగర్ పట్టణంలోని దద్దనాల చెరువులోని ఒక ఇంటితోపాటు, మఠంపల్లి మండలం సుల్తాన్ పూర్ తండలో ని మరొక ఇంటి తాళా లు పగలగొట్టి బంగారు పుస్తెల తాళ్లు, చెవి కమ్మలు, ఉంగరాలు ఇతర వస్తువులను దొంగతనం చేయడం జరిగింద న్నారు. ఈ విషయంలో మఠం పల్లి ఎస్సై బాబు ఆధ్వ ర్యంలో విచారణ చేసి నిందితు లను గుర్తించి వారిని అరెస్టు చేయ డంతో పాటు వారి వద్ద నుంచి రెండు లక్షల 30 వేల రూపాయల బంగారం వస్తువులు స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మఠంపల్లి ఎస్సై పి.బాబు, ఏ ఎస్ ఐ బలరాం రెడ్డి కానిస్టేబుల్ కాశి, నాగరాజు, షంబయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## హుజూర్ నగర్ వార్త

## తప్పు ఎవరిది శిక్ష ఎవరికీ

### విద్యార్థిని పరీక్ష రాయకుండానే ఇంటికి పంపిన అధికారులు

*ఖమ్మం రూరల్, ప్రభాత వార్త*

:ప్రభుత్వ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గురుకుల ఎంట్రన్స్ ఎగ్జామ్ కు పలు కారణాలతో చాలా విద్యార్థులు పరీక్ష రాకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్లోని టీఎస్ డబ్ల్యూఆర్డీసీ కళాశాలలో పరీక్ష కేంద్రంలో పలువురు విద్యార్థులు శనివారం పరీక్ష రాయకుండానే వెనుదిరిగారు. కాగా అయిదో తరగతి చదువుతన్నములకపాటి ధీరజ్ శశాంక్ అనే విద్యార్థికి టీఎస్ డబ్ల్యూఆర్డీసీలో పరీక్ష కేంద్రం పడినట్లు హాట్ టికెట్ వచ్చింది. ఆదివారం ఉదయం 11 గంటలకు పరీక్ష ఉండగా విద్యార్థి సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకున్నాడు. అయితే ధీరజ్కి హాల్ టికెట్ వచ్చినా కాలేజికి వచ్చే నామినల్రల్ పేరు లేకపోవడం, విద్యార్థి ఓఎంఆర్ షీట్ రాకపోవడంతో అధికారులు పరీక్షకు అనుమతించలేదు. దీంతో విద్యార్థి తండ్రి అధికారులను నిలదీయగా విద్యార్థి ఇన్కం సర్టిఫికెట్ లో ఆదాయం ఎక్కువ ఉండటంతోనే పైనుంచి రిజక్ట్ చేశారని చెప్పారు. ఇన్ కం ఎక్కువ ఉంటే హాల్ కూడా ఎలాట్ కాకండా ఉండాలి. హాల్ టికెట్పంపి పరీక్ష రాయకుండా చేస్తే ఎలా దీనికి ఎవరూ బాధ్యులను విద్యార్థి వాపోతున్నారు. అధికారులు చేసిన తప్పుకు తమ కుమారుడు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ స్పందించి తన కుమారుడికి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

*కూసుమంచి, ఫిబ్రవరి21 (ప్రభాత వార్త ):*



ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా నోట్ బుక్స్ మరియు విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి పాల్గొనడం జరిగింది. డా.దివ్యమూర్తి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జగ్గిలాల్, హరిప్రసాద్, అభిమానుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, కందుల ప్రభాకర్, అర్జున్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకోడులో అట్టహాసంగా ఏఐకేఎస్ మూడవ మండల మహాసభ

### 21 మందితో మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :*

పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నేడుతున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు గ్రామంలో ఏఐకేఎస్ (తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం) మూడవ మహాసభను అటహాసంగా నిర్వహించారు.

# సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంను జయప్రదం చేయండి



## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

ఈనెల 25న వలిగొండలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ మండల స్థాయి నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.శనివారం పోచంపల్లి పట్టణ పరిధిలోని నారాయణగిరిలో సిపిఎం శాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము కన్నా మేము అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా అదనంగా పెంచి ఇస్తామని చెప్పి అమలు చేయడంలో సంవత్సరం గడిచిన అందరికీ చేయలేకపోయారని ఇంకా 40 రైతులకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా కూడా అందరికీ రాలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ రైతు భరోసా రైతులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలిగొండలో నిర్వహిస్తున్న జిల్లా విస్తృత స్థాయి సమావేశం మార్చి మాసంలో రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోవు పోరాటాల గురించి, ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తున్న సిపిఎం ఇండియా మహాసభలో రూపొందించబోవు కర్తవ్యాలను కూడా ఈ సమావేశంలో చర్చిస్తామని తెలియజేశారు. ఈ విస్తృత సాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు గార్లు హాజరవుతున్నారని తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పొన్నమోని కృష్ణ , శాఖ కార్యదర్శి గూడూరు రాంరెడ్డి, సభ్యులు గూడూరు జంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, సామల సత్తిరెడ్డి, కర్ణపు నారాయణ, గూడూరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి.సురేష్ రెడ్డి మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ హరి ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగ్రత్తి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని తెలిపారు. ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తులసి, వెంకటేశ్వర్లు, శివశంకర్, సాయి వర్ధన్, వెంకటేశం, సంతోష్ కుమార్, వెంకట్ రెడ్డి, చందన, శ్రీదేవి, మంజుల, ఫర్హాన్ మరియు అధ్యాపకేతర బృందం యూడిసి ప్రవీణ్ కుమార్, రాజేష్, లక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో విద్యార్థులకు ఉచిత భగవద్గీత శ్లోకాల బోధన

*రాజాపేట, ఫిబ్రవరి 23 ప్రభాత వార్త:*



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ప్రతి ఆదివారం పిల్లలకు భగవద్గీత శ్లోకాలను ఉచితంగా బోధించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బేగంపేట తో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెడదీవు సత్యనారాయణ కోరారు. వివరాల కోసం 8247596137 నంబర్ కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. భగవద్గీత శ్లోకాల పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఆసక్తి చూపాలన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్షలు

*రాజపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వివిధ తరగతుల ప్రవేశ పరీక్ష పీజీ సెట్ 2025 ప్రశాంతంగా ముగిసింది. ప్రవేశ పరీక్ష నిబంధనల ప్రకారం సౌకర్యాల మధ్య విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు. 253 విద్యార్థులకు గాను 232 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో బాలురు 158 మంది, బాలికలు 74 మంది హాజరయ్యారు. 17 మంది బాలురు నలుగురు బాలికలు గైరహాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరెంట్ ఎం. వేణు ప్రసాద్ తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

*రాజపేట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎలక్షన్స్ వెంటనే నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫల మైందని, అమలు చేసిన హామీలను కూడా అసంపూర్తిగా మిగిలిపోయినాయని విమర్శించారు. కేవలం 12 నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. సంవత్సరం కాలంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ సిబ్బంది జీతభత్యాలకు సమయానికి రాక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శేఖర్ రెడ్డి చెప్పారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

*రాజపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన ఠాగూర్ వినోద్ సింగ్ రమాదేవి దంపతుల ప్రథమ కుమార్తె వైశాలి ఠాగూర్, ఠాగూర్ సుశీల్ సింగ్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆశీర్వదించారు. రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

*మోత్కుపల్లి, రాజాపేట, ఫిబ్రవరి 23*

ప్రభాతవార్త మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింలు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి లు ఆదివారం వేర్వేరుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దుద్దెల్ల సంతోష్ శరణ్య వివాహ వేడుకల్లో పాల్గొని అనంతరం నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఆప్తులు పాల్గొన్నారు.



## గోడ గడియారాలు పంపిణీ

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



ప్రభుత్వ ఉపాధ్యాయుడు గడ్డం లక్ష్మయ్య పంతులు జ్ఞాపకార్థంగా వారి కుమారుడు గడ్డం జయప్రకాష్ గౌడ్ ప్రభుత్వ ఆస్పటల్ ప్రభుత్వ పాఠశాలలు నేతాజీ యువజన సంఘానికి గోడ గడియారాలు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్, దబ్బికార్ సాయిష్, వంగూరి రాజు, కొయ్యడ నరసింహ గౌడ్, బైరు రామాంజనేయులు గౌడ్, కుక్క కుమార్, గుడిగంటి వెంకటేష్ గౌడ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, తడ రమేష్ గౌడ్, మాస్నం ప్రసాద్, గంగాధర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కొత్తజాల ఫౌండేషన్ సాయం

*రాజపేట, ఫిబ్రవరి 23*



రాజపేట మండలం కొత్తజాల గ్రామానికి చెందిన సాయిళ్ళ కొండవ అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబానికి కొత్తజాల ఫౌండేషన్ ద్వారా ఆదివారం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, చింతల వెంకటేశ్వర్ రెడ్డి అభిమానులు కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నోముల ఉపేందర్ రెడ్డి, గోదాసు అనిల్, చింతకింది కిరణ్,రఘునందన్,కొయ్యడ కిరణ్,సుంకరి రమేష్,బీమాగోని క్రాంతి,రావుల దుర్గ,గోదాసు సాయి,సంజయ్ కుమార్,ప్రవీణ్ ,బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## పరకాల రహదారుల సొగసు చూడతరమా !

### అధ్వాన్నంగా డ్రైనేజీలు అంతర్గత రోడ్లు

(ప్రభాతవార్త పరకాల)

పరకాల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాల రోడ్లు, డ్రైనేజీల సొగసు చూడతరమా పురజనులు అంటున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలోనూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అధికారం చేపట్టిన ప్రభుత్వం సుమారు 13 నెలలు గడిచిన కనీస సౌకర్యాల కల్పనకు ఇప్పటి దాకా నిధులు కేటాయించి చేపట్టిన అభివృద్ధి లేదు. ఎన్నికల్లో గెలిచిన పరకాల ఎమ్మెల్యే పదవి స్వీకరించిన ఒం ప్రథమంలో దామెర చెరువు మత్తడి నాలా, మమతా నగర్, మాదారం, కోర్టు ఏరియా పరిధిలోని మల్లారెడ్డిపల్లె కాలనీలలో విస్తృతంగా పర్యటించడం గమనార్హం. ఆ సందర్భంగా ప్రధాన సమస్య రహదారి నడుపాయం, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యానికి దర్పణంగా ఉండే అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేయక పోవడం గమనార్హం. మమతా నగర్ ప్రాంతంలో లోతట్టు ఏరియాలో రహదారిలో తుంగ, పిచ్చిమొక్కలు పెరిగిపోయి రోడ్డు మూసుకు పోయింది. ఆ ప్రాంతంలోని నివాసస్థులు తమ స్వంత ఇండ్లను ఖాళీ చేసి ఇతరుల ఇండ్లలో అద్దెకు ఉంటున్నారు. అయినా అధికారులకు పాలకులకు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదని జనం విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన బీజేపీ మాజీ నర్సంపేట ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ తనదైన మార్క్ చూపిస్తానని ప్రకటించడం ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.



## కూలి పని చేయలేని స్థితిలో నిరుద్యోగులు

### దుర్భర సంసార జీవితాలు గృహినికి రూ.2500 నిరుద్యోగులకు రూ.4వేలు ఏమాయే?

(పరకాల ప్రభాత వార్త )

వయోపరిమితి దాటిన నిరుద్యోగులు కూలి పని చేయలేని స్థితిలో ఉన్నారు. వారికి ఇస్తామని హామీ ఇచ్చిన పాలకులు ఆ పథకాన్ని అమలు పరచడం లేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద గృహిణికి రూ. 2500 లు ఇస్తామని చెప్పి ఏడాది గడిచిన ఇవ్వడం లేదు. నిరుద్యోగులు దెబ్బల జీవనంతో సంసారాన్ని కొనసాగిస్తున్నారు. కెసిఆర్ పాలన కంటే ముందు నుంచి ఉద్యోగాలు నోటిఫికేషన్ లు వెలువడక పోవడంతో అప్పటికి నిరుద్యోగులు ఉద్యోగ అర్హత ను కోల్పోయారు. ప్రస్తుతం వారిది దయనీయ పరిస్థితి. చేతగానితనంతో మంచాన పడిపోయారు. అలాంటి వారి కుటుంబాల గృహిణులకు రూ. 2500 లు అందించాలని జనం కోరుతున్నారు.

నిరుద్యోగ బంధు ప్రకటించాలి పరిశ్రమల ఏర్పాట్లు వయసు మలిన నిరుద్యోగుల దుస్థితిని గుర్తించడం లేదని పలువురు అంటున్నారు. దళిత బంధు పథకంలా నిరుద్యోగ బంద్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు. అలా ఆర్థిక సాయం అందించినట్లయితే చేయూత అందించినట్లు అవుతుందని అంటున్నారు. నిరుద్యోగుల్లో కులం, మతం అనే తేడా ఉండదని నిరుద్యోగి అన్నదే ఇక్కడ ప్రధానాంశంగా పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉద్యప్ప పింఛన్లను కూడా తొందరగా ప్రకటించాలని కోరుతున్నారు.

## నేడు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో నేడు (సోమవారం) అన్ని జిల్లాల కలెక్టరేట్ ల ఎదురుగా నిరసన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులందరూ హాజరుకావాలని టీ డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి వి రాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని , హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్లు వెంటనే జారీ చేయాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని అలాగే మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట తమ కార్యాలయాల నుంచి ఇంతవరకు ప్రభుత్వమే రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## నిరుపేద ఆడబిడ్డపెళ్లికి జంగిటి ఆర్థికసాయం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త :

అమ్మ నాన్న లేని నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి పెద్దన్నగా సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జంగిటి విద్యనాథ్ అండగా నిలిచారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో అల్వాల మధు కరుణ కొన్ని సంవత్సరాల



క్రితం మృతిచెందగా తల్లిదండ్రులు లేని అల్వాల ఇందు వివాహానికి సహాయం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్ను కోరగా వెంటనే స్పందించి తనవంతు సహాయంగా పదివేల రూపాయలు ఆడబిడ్డ వివాహానికి కానుకగా అందించారు. అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్ కు పలువురు నాయకులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాలఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మచారి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసారాజశేఖర్, అల్వాల నర్సింగారావు, దాచేపల్లి రాజయ్య, గుర్రపు బాలరాజు, కూరాకుల రవి, కురాకుల సుభాష్, దేవరకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 3ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

రఘునాథపల్లి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ ఆసుపత్రిలో అన్నిరకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి డైరెక్టర్లు మల్లారెడ్డి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ గోపీచంద్ లు తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరంను గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన వినూత్న ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. శిబిరంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 200మందికిపైగా బిపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ల వేణుగోపాల్, కడారి శ్రీను. శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 23

పాలకుర్తి నియోజకవర్గం గౌరవ పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నూతన



వధూవరులను ఆశీర్వదించిన. మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ముద్ర బోయిన వెంక న్న రాయపర్తి మండలం: తిరుమలాయపల్లి గ్రామంలోని గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక రేణుక ఎల్లయ్య దంపతుల ఏకైక పుత్రిక అఖిల మనోహర్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి మండల నాయకులు గజవెల్లి రామశేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు:

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి.


వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త.

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (24/02/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఒక్క ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## ఆ జిల్లాల్లో 3 రోజులు వైన్ షాపులు బంద్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా మూడు



రోజులు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని దుకాణదారులను పోలీసులు ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మద్యం షాపులు బంద్ కానున్నాయి. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, స్టార్ హోటళ్లలోని బార్లు, కల్లు దుకాణాలు క్లోజ్ అవుతాయి.

## రైలుకిందపడి మతిస్థిమితంలేని వ్యక్తి ఆత్మహత్య

జనగామ టౌన్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త :

పదేళ్లగా మతిస్థిమితం సరిగాలేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం ఉదయం నెలకొంది. సంఘటనకు సంబంధించి జనగామ రైల్వేపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జనగామ రైల్వేస్టేషన్ అయ్యప్పస్వామి గుడి సమీపంలోఓ జంజాల స్వామి (38) అనే వ్యక్తి గత పదేళ్లగా మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో బాధపడుతున్నాడని, జనగామకు వచ్చే కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడగా, సంఘటన తెలిసిన వెంటనే జీఆర్పీ హెచ్సీ రమణారెడ్డి, కానిస్టేబుల్ రాఘవేందర్, నరేష్లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసునమోదు చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవపరీక్ష నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సీత**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డా.దనసరి అనసూయ సందర్శించి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈ నెల 26 నుండి 28 వరకు మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, అదనపు బస్సులు, పారిశుద్ధం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జాతరకు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు, భక్తుల కోసం అవసరమైన మేర పందిర్ల ఏర్పాటు, జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్ప కు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చెందుతున్న అంబేద్కర్ జంక్షన్....

**అంబేద్కర్ విగ్రహం ఎత్తుపై అరాతీస్తున్న దళిత సంఘాలు....**

**సుందరికరలో నాణ్యత లోపించకుండ్డా చూడాల్సిన భాధ్యత అధికారులదే....**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో ఉన్న అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి కోసం కూడా అధికార యంత్రాంగం రెండున్నర కోట్ల రూపాయలు వెంచినప్పటికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు జంక్షన్ ఇరువైపులా రోడ్లు తీసి వెడల్పు తిస్తున్నప్పటికి ఈ ప్రక్రియ గత రెండు నెలనుండ్డి పనులు చేస్తున్న క్రమములో ఇంతకుముందు రోడ్డు ఇరువైపులా చిన్న చిన్న పండ్ల దుకాణాలు కటింగ్ షాపులు చెప్పుల దుకాణాలు హోటళ్ళు ఉండగా ప్రభుత్వ అధికార యంత్రాంగం వాటిని దాదాపు 150 డబ్బాల వరకు తొలగించారు. వాటిమీద జీవనోపాధి పొందుచున్న కుటుంబాలు చిన్నాభిన్నమై పోయి ఇల్లు గడిపే స్థితి లో లేకుండా పోయాయి. పనులు వేగవంతం పెంచాలి గత నెలరోజుల క్రితం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జంక్షన్ పనులను పై పర్యవేక్షణ చేసి మార్చికల్ల పనులు పూర్తి చెయ్యాలన్నప్పటికి మార్చి 10రోజులు ఉన్నప్పటికీ పనులు మొదటి స్టేజిలో నే ఉంది ఈ పనులు దాదాపు 2 నెలలు అయినా పూర్తి అయ్యే అవకాశాలు తక్కువే.బస్టాండ్ ఎదురుగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్నపటికి స్థానిక తహసీల్దార్ జగత్ సింగ్ ఆధ్వర్యములో దుఖాన సముదాయం షేటర్లు ఏర్పాటు చేసుకొనుటకు మంత్రి వర్యులు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ వీటికి సంబంధిన బస్టాండ్ సమీపంలో షటర్లు ఏర్పాటు చేయుటకు పూర్తి నివేదిక ను ఇచ్చినట్లు అధికారులు తెలిపారు వీటికి సంబంధిన వీ మాకు ఎలాంటి వి అధికారిగా రాలేదని కేవలం బస్టాండ్ సమీపం అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ పూర్తి గా ఐనంక విషయాన్నితెలియపరుస్తమని అధికారులు తెలిపారు సెంటర్ సిద్దిపేట్ కరీంనగర్ వరంగల్ నేషనల్ హైవే ప్రధాన రహదారిలో ఎల్కతుర్తి జంక్షన్ ఉన్నప్పటికీ భూములు ప్లాట్ల రెట్లు కుడ్డా దాదాపు పెరిగి పోతుంది ఈ యొక్క అభివృద్ధి పనుల తోపాటు ఇరువైపులా రోడ్లను తీసి నాణ్యత పై దృష్టి సార్నిచాల ని కూడా అధికారులు ప్లాన్ చేసి ఇచ్చినప్పటికీ సిద్దిపేట వైపులో వెడల్పుని పెంచి కరీంనగర్ వైపులో ఉన్న రోడ్డు ను వెడల్పు తక్కువ చేయ్యడం పై దుమారం లేసిన సంఘటన చోటు చేసుకుంది ఇరువైపుల రోడ్లను సరిగా తీయకుండా కరీంనగర్ టు వరంగల్ మధ్యలో ఉన్న జంక్షన్ అటువైపు తక్కువ తీయడంపై ప్రజలు తీవ్ర ఆందోళన కు గురవుతున్నారు తీసిన మట్టిని అంబేద్కర్ సర్కిల్లో మట్టిని పోయడం వలన అంబేద్కర్ విగ్రహ్నా. చుట్టూ దుమ్ము ధూళి తో నిండి ఉన్నది దీనిని గమనించిన. దళిత సంఘాలు డస్ట్ తో ఉన్న విగ్రహాన్ని చూసి నెవ్వరు పోయి అంబేద్కర్ కు అవమానాలు జరిగయ్నాటు సబ్ కాంట్రాక్టర్ నీ నిలదీశారు విగ్రహము చుట్టూ మట్టి ని నింపడం వలన అంబేద్కర్ విగ్రహం కింది స్థాయికి చేరుకుంది గమనించిన ప్రజలు బాటసారులు మీడియాకు వివరించారు. అదేవిధంగా అంబేద్కర్ జంక్షన్ లో పనులపై జిల్లా కలెక్టర్ తో పాటు అధికార యంత్రాంగం పనులపై దృష్టిని సార్నిచి నాణ్యతగా ఉండే విధంగా చూడాలని అంబేద్కర్ చుట్టూ పోసిన మట్టిని అదే విధంగా విగ్రాహన్ని ఎత్తు లేపి సర్కిల్ అభివృద్ధిలో పనులలో నాణ్యత తగ్గకుండా చూడాలని ప్రజలు మీడియా ధ్వార కోరుచున్నాను..



# గురుకులాల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**ప్రశ్నపత్రాల రికార్డుల పరిశీలన.**

**జిల్లాలో 89.97 శాతం పరీక్షలకు హాజరైన విద్యార్థులు**

**సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్. పదిలో జిపిఏ పదికి పది ఫలితాలు సాధించాలి**

*వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:*



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్న పత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మోలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో 4200 మంది విద్యార్థులకు గాను 89.97 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల జిల్లా సమన్వయకర్త అపర్ణ తెలిపారు. అనంతరం పరీక్ష కేంద్రం ప్రాంగణంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, మెనూ ప్రకారం అందుతున్న ఆహారం తదితర వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ భయం వీడితే ఏదైనా సాధించగలరని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదివి పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి, వైస్ ప్రిన్సిపల్ జోత్స్నా ఉన్నారు.

# జి బి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ..

**ఘనంగా 286 వ సేవాలాల్ జయంతి వేడుకలు..**

**వరంగల్ ఓ సిటీ నుండి దిన్ దయాళ్ నగర్ వరకు బైక్ ర్యాలీ.**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గోరు బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 286వ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల్లో భాగంగా గోర్ సేన, గోర్ మలావ్ వెల్ఫేర్ సొసైటీ , ఎల్ హెచ్ పి ఎస్, సేవాలాల్ సేన , పలు ఎస్టి సంఘాలు బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశాయి. ఆదివారము వరంగల్ ఓసిటి నుండి హనుమకొండ దీన్ దయాల్ నగర్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం వరకు బైక్ ర్యాలీ సుమారు 500 మంది కొనసాగింది. ఈ ర్యాలీని గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు, గోర్ సిక్వాడి ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ కున్సోత్ హట్య నాయక్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సద్గురు సేవాలాల్ మహారాజ్ ప్రపంచానికి దిక్సూచిగా ఉన్నారని, ఆనాడు సేవాలాల్ మహారాజ్ అహింసకు దూరంగా, బంజారా తండాలు గుడాలలో బంజారాలను జాగృతి చేసి, చెడు అలవాట్లకు దూరంగా ఉంచారు, చెడువాలకులను దూరం చేసేందుకు, గోరు బంజారాలను ఐక్యం చేసేందుకు సేవాలాల్ మహారాజ్ విశిష్ట కృషి చేశారు. అలాగే తాను చేసిన సేవలను గుర్తు గా ప్రతి ఏడాది నగరంలో భోగ్ బండారో కార్యక్రమం, ర్యాలీ కొనసాగిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించాలని, అలాగే గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు స్పందించి పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. దేశం లోని గోర్ బంజారాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలవడం జరుగుతుందని, అలాగే రిజర్వేషన్లు సైతం వేరుగా ఉన్నాయని భారత అఖండ దేశంలో 14 కోట్ల మంది బంజారా లు ఉన్నారని దేశమంతా ఒకే సాంస్కృతి సాంప్రదాయాలతో ఉన్న తమకు రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వాలు అందర్నీ ఒకే కేటగిరికి తీసుకువచ్చి తమ వాటాలు ఇవ్వాలని, పార్లమెంటులో 14 కోట్ల ఉన్న మాకు సుమారు 70 ఎంపీ సీట్లు కేటాయించాలని కోరారు . ..దీన్ దయాల్ నగర్ లో బండారో గ్రేటర్ లోనీ 31 డివిజన్ దీన్ దయాళ్ నగర్ సే వాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో భోగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొని బంజారాలు ఐక్యంగా ఉండాలని, సేవాలాల్ సూచించిన మార్గంలో నడవాలని అహింస కు వ్యసనానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ , ఆర్డీవో రమేష్ రాథోడ్ , గోర్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణికుమార్ , సంగెం మాజీ జెడ్పిటిసి వీరమ్మ,గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నునావత్ రవీందర్, కోశాధికారి గుగులోత్ తిరుపతి, సహాయ కార్యదర్శి గుగులోతు వినేష్ , గౌరవ అధ్యక్షులు సుందర్, ఎంఈఓ రాము నాయక్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ హుస్సేన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, సేవల సేన హన్మకొండ అధ్యక్షులు కున్సోత్ మురళి, సిఐ కాశీరాం సంపత్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# టీజీ సెట్ పరీక్షా కేంద్రంను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - (ప్రభాతవార్త): నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీ జీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి, 6,7,8,9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాగ్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ





సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులకు పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని గమనించారు. విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి: కలెక్టర్

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - (ప్రభాతవార్త):



ఫిబ్రవరి 24వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రతిభా ప్రోత్సాహ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 - (ప్రభాతవార్త):



పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసి భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలు రాయడానికి ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు గిరిజన పిల్లల జీవితానికి తొలిమెట్టు అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు పాల్వంచలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ప్రతిభా ప్రోత్సాహ పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పిల్లలు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు చేస్తూ ఆయన మాట్లాడుతూ... పదవ తరగతి పూర్తి అయిన తర్వాత పై చదువులు చదవడానికి మీరు ఎన్నో రకాల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రాయవలసి ఉంటుందని ఆ పరీక్షలు సులభంగా రాయడానికి ఈ ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు, స్పెషలాఫీసర్లు పిల్లలు వారి సొంతంగా వారి మేధాశక్తిని పదును పెట్టి పరీక్షలు రాసేలా చూడాలని, ఎవరు వారికి సహకారం అందించవద్దని అన్నారు. గ్రూప్ పరీక్షలు ఎంత పగటి బందీగా నిర్వహిస్తామో ఆ విధంగా ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలు నిర్వహించాలని స్క్వాడ్, స్పెషలాఫీసర్ ఏటిడిఓ అశోక్‌కు ఆదేశించారు. ఈ పరీక్షలు రాయడం వలన విద్యార్థిని విద్యార్థులకు జేఈఈ, నీట్ ,ఎంసెట్ ఇతర కాంపిటేటివ్ ఎంట్రెన్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని, భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని మీ యొక్క తెలివితేటలను రంగరించుకొని ఈ పరీక్షలు బాగా రాసి మంచి మెరిట్ తెచ్చుకోవాలని, మెరిట్ తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు పై చదువులకు తప్పనిసరిగా ఐటిడిఏ ద్వారా సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం పిల్లల స్టడీ అవర్స్ క్లాసును పరిశీలించి పిల్లలు వెనుకబడ్డ సబ్జెక్టులలో ఎవరు ఉన్నారో వారిని గుర్తించి వారు బాగా చదివేలా సంబంధిత సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారు చదివే విధివిధానాలను హెచ్ఎం పరిశీలించి సబ్జెక్ట్ టీచర్లు స్టడీ అవర్స్ సక్రమంగా జరిగేలా సూచనలు సలహాలు ఇచ్చి పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఇంజనీరింగ్ మైనర్ రిపేర్ పనులను పరిశీలించి టాయిలెట్, బాత్రూములు, మైనర్ రిపేర్లు పనులు నాణ్యతగా ఉండేలా చేయించుకోవాలని హెచ్ఎంకు సూచించారు. ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలకు 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 48 మంది హాజరయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బద్రు మరియు సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 23 - (ప్రభాతవార్త):



పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీ సీతానగర్ కాలనీలో ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలు ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగాయి. చివరోజు ఆదివారం ప్రతిష్ఠాంగ హోమము, నిత్యపూజ, రత్నన్యాసం, యంత్ర, విగ్రహప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల విగ్రహప్రతిష్ఠ పూజల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. వందలాది మంది మహిళలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో విగ్రహప్రతిష్ఠ ఉత్సవ కమిటీ సభ్యులు నామేపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ కృష్ణ, సిరికొండ రవి, కెలోత్ ప్రేమ్ కుమార్, బిమానపల్లి జయమ్మ, గుగులోత్ శంకర్, చల్లు వెంకన్న, మహేష్, రౌతు రామారావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఏడీఈ వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, శ్రీకాంత్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి కృషిచేసిన" కృష్ణమూర్తి"

### నేడు గంగారంలో రాచమల్ల దశదిన కార్యక్రమం..

సత్తుపల్లి ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ స్వర్గీయ జలగం వెంగళరావు కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ రాచమల్ల కృష్ణమూర్తి నాడు గంగారం సర్పంచ్ గా పదవిలో బిసి దళిత గిరిజన పేద బడుగుబలహీన బీసీ వర్గాల ప్రజలకు గూడు లేని వారికి ఇందిరమ్మ గృహాలను ఏర్పాటు చేసి నీడ కల్పించారు. అదేవిధంగా పంచాయతీకి వచ్చినటువంటి నిధులతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించారు. అనంతరం ప్రభుత్వఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యా అవకాశాన్ని కల్పించి వారిని ఉన్నత స్థానానికి తీసుకొచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు పట్ల ఆసక్తిని కల్పిస్తూ వారిని మండల జిల్లా రాష్ట్రస్థాయి లో రాణించే విధంగా తీర్చిదిద్ది పాఠశాలలో పేరు తెచ్చుకోవడంతో ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమూర్తి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు తీసుకొని ఉపాధ్యాయ వృత్తికే పేరు తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో గంగారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ గా రాచమల్ల కృష్ణమూర్తి కొనసాగుతున్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యం గురై తాను మరణానంతరం నేత్రాలను ఇతరులకు దానంగా ఇవ్వాలని రాతపూర్వకంగా కుటుంబీకులకు తెలియజేసిన కృష్ణమూర్తి సూచన మేరకు వారి కుమారులు నేత్రాలను సైతం ఖమ్మం నేత్రాలయానికి మరణించిన అనంతరం ఇచ్చి తండ్రి కోరిక నెరవేర్చారు. నేడు కృష్ణమూర్తి దశదిన కార్యక్రమాలు ఆయన స్వగ్రామమైన గంగారంలో నిర్వహించడానికి కుటుంబీకులు ఏర్పాటు చేశారు.

## డైరెక్టర్ (ఆపరేషన్స్)గా బాధ్యతలు చేపట్టిన ఎల్.వి.సూర్యనారాయణ

కొత్తగూడెం, ఫిబ్రవరి 23 - (ప్రభాతవార్త):



శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ గా పనిచేస్తూ ఇటీవల సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్)గా నియమితులైన ఎల్.వి. సూర్యనారాయణ ఆదివార మున సింగరేణి ప్రధాన కార్యాల యములోని డైరక్టర (ఆపరేషన్స్) ఛాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సామినేని నాగమణి మృతి బాధాకరం

### మాజీ మంత్రి పువ్వాడ దిగ్భ్రాంతి

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త): జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి మృతి బాధాకరమని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఖమ్మంలో నివాసం ఉంటున్న ఆమెగుండెపోటుకు గురై మృతి చెందారు, మృతదేహాన్ని ముదిగొండ మండలం మేడేపల్లి స్వగ్రామానికి తరలించారు, సమాచారం



తెలుసుకున్న వెంటనే అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ సందర్భంగా మృతురాలి భర్త హరిప్రసాదు ను భుజం తట్టి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు, గతంలో హరిప్రసాద్ ఖమ్మంవిజయ డైరీ చైర్మన్ గా పనిచేసిన హయాంలో డైరీ అభివృద్ధికి రైతుల పట్ల మంచి సంబంధాలు కలిగిన వారిని గుర్తు చేసుకున్నారు, నాగమణి మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే ఆయన అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి కడసారి వీడ్కోలు పలికారు

# మహాకుంభాభిషేక సంప్రోక్షణ సందర్భంగా ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :





యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శనివారం శ్రీస్వామి వారి సన్నిధిలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలలో భాగంగా తిరువీధి సేవ, చతుస్థానార్చన, విమాన అధిష్టాన పరివార విశేష హోమములు, నివేదన నీరాజన మంత్రపుష్పము, శాత్తుమరై, తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలను శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా శ్రీశ్రీశ్రీ వానమామలై మఠం 31వ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం, ద్వారా కుంభార్చన, బింబ, కుంభ, మండల, అగ్ని ఆరాధనలు, జీవన్యాస, తత్వన్యాస, కళాన్యాస, ప్రాణప్రతిష్ట హోమములు, శయ్యాధివాసం, ఫలి పుష్పాధివాసము, నిత్య పూర్ణాహుతి, నివేదన, తీర్థ ప్రసాదగోష్టి, తిరువీధి సేవ, ఆలయంలోకి వేంచేయుట మొదలగు వేడుకలను శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా వేడుకలను వైభంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పలువురు కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# శ్రీస్వయంభు శివలింగంపై సూర్యకిరణాలు

**ప్రత్యేక అభిషేకములు, అర్చనలు**

మేళ్లచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు ఆదివారం ఉదయం సూర్య కిరణములు 2 గంటలపాటు శివలింగమునకు తాకాయి. ఈ సందర్భంగా శివలింగమునకు ప్రత్యేకమైన రుద్రాభిషేకములు, పాలాభిషేకములు, బిల్వ అర్చనలు, హారతులు శాస్త్రోక్తంగా, సాంప్రదాయంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొలకపాక శివ విష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు,జాతర కమిటీల సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కమనీయంగా లింగ బసవేశ్వర స్వామి కళ్యాణం

.. బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:



మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి శ్రీ లింగ బసవేశ్వర స్వామి కళ్యాణం కమనీయంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు సేవ, ఎదుర్కోళ్లు అనంతరం శ్రీ లింగ బసవేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈవో జి. నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పని జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గోలి నరేందర్ రెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, బందారు ఆగమయ్య గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఆల్వ గోపాల్ రెడ్డి, ఆలేటి బలరాం, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, కొమ్మగోని భాస్కర్ గౌడ్, గోరుకంటి సుజాత, అర్చకులు రామ్ సింగ్, పుణ్యాసింగ్, ఎలమంచి రాజశేఖర్ శర్మ నాయకులు బద్దం వాసుదేవరెడ్డి, సోమశివ, దేశం విజయ్, దూడల మధు గౌడ్, శ్రీకాంత్ సతీష్ నాయక్, బసవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో నైపుణ్యత కలిగి ఉండాలి

**-సినిమా ఆర్టిస్ట్ కె.వి ప్రదీప్**

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:





యువత నైపుణ్యత క్రమ శిక్షణ కలిగి ఉండాలని అప్పుడే జీవితంలో విజయం సాధిస్తామని సినిమా ఆర్టిస్ట్ కెవి ప్రదీప్ అన్నారు, మున్సిపల్ కేంద్రంలోని టూరిజం పార్క్ ఏర్పాటు చేసిన జే సి ఐ సికింద్రాబాద్ వాకర్ టౌన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ లో కె.వి ప్రదీప్ మాట్లాడుతూ యువతకు ఒక దిశను ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించడంలో ఎప్పుడు ప్రయత్నం చేసి విజయం సాధించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జోన్ వైస్ ప్రెసిడెంట్ జేసీ వేణుగోపాల్, జోన్ ఐజేసీఆఫీసర్ జెసి రామకృష్ణ, జోన్ కోఆర్డినేటర్ జెసి గాయత్రి, జెసి శివకుమార్,జెసి మనీష్ గౌడ్ పూర్వ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

బీబీనగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:

గ్రామీణ స్థాయిలో యువకులు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చి క్రీడారంగంలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ అన్నారు. రుద్రవెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రుద్రవెల్లి ప్రీమియర్ లీగ్ 5 వ క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు జెర్సీలను తన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాని ఇస్తాయని అన్నారు. యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉన్నదని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. క్రీడాకారులకు జెర్సీలను ఏర్పాటు చేయడం పట్ల యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నె రాజేందర్, రాఘవాపురం మాజీ సర్పంచ్ రక్షని కృష్ణ, మాజీ వార్డు సభ్యులు కరిశక నవీన్ గౌడ్, దోసపాటి మహేష్, నాయకులు పాండాల శంకర్ గౌడ్, కొత్త యాదగిరి, పాండాల శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, ప్రసాద్, రాయగిరి, బాలరాజు గౌడ్ క్రీడా పోటీ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.



## మేళ్లచెరువు జాతరలో జాతీయ స్థాయి ఎద్దుల పందెములు

**- రూ.30 లక్షల నగదు బహుమతులు**

**- ఒక ట్రాక్టర్, ఒక బుల్లెట్**



మేళ్లచెరువు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణ బ్రహ్మోత్సవముల మహా శివరాత్రి తిరునాళ్ల జాతర కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 26వ తేది నుంచి మార్చి 2వ తేది వరకు జాతీయ స్థాయి రైతు సంబరాలు, ఎద్దుల పందెములు భారీ స్థాయిలో నిర్వహిస్తామని ఆదివారం ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి తెలిపారు. ఆరు రకాల, ఆరు విభాగాల, ఆరు సైజుల్లో జరిగే ఎద్దుల పందెములకు రూ.30 లక్షలు నగదు బహుమతులను, ఒక ట్రాక్టర్‌ను, ఒక బులెట్ ను దాతల సహకారంతో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఎద్దుల పందెములు విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## బిజెపి జిల్లా అధ్యక్షురాలు ని కలిసిన మండల బిజెపి నాయకులు

మోతె.. ఫిబ్రవరి 23 ప్రభాతవార్త..



సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా చల్లా శ్రీలత ఇటీవలే ఎన్నికైన సందర్భంగా ఆదివారం మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిని కలిసిన వారిలో మండల బిజెపి అధ్యక్షుడు భుక్యా శంకర్ నాయక్, మండల నాయకులు తదితరులు ఉన్నారు.